


ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వార్తలు

శుక్రవారం 25 జూలై 2025 | 5

ఉభయ గోదావరి జిల్లాల వారధికి మరమ్మతులు

- డిండి-చించినాడ మధ్య భారీ వాహనాల రాకపోకలు బంద్
- లైట్ వెయిట్ వాహనాలకే అనుమతి
- ఉభయ గోదావరి జిల్లాల్లో మళ్లింపు

7




వెంకన్న హుండీ ఆదాయం రూ.1.52 కోట్లు

6

కాటేస్తాయి.. జాగ్రత్త!

- పొంచి ఉన్న విషసర్పాల ముప్పు
- జాగ్రత్తగా లేకుంటే అపాయం
- వరదలు, వర్షాలతో జనావాసాల్లోకి విషసర్పాలు
- ఉమ్మడి జిల్లాలో పెరుగుతున్న పాముకాటు బాధితులు
- నెలలోపు పది మంది వరకు మృతి

7



అమలాపురంలోని గడియార స్తంభం సెంటర్‌లో జోరుగా కురుస్తున్న వాన

వానే వాన!

- అల్పపీడనం ప్రభావంతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వర్షాలు
- రెండు రోజుల్లో మరింతగా బలపడి తీవ్ర అల్పపీడనంగా మార్పు
- ఒడిషా, ఛత్తీస్‌గఢ్‌లో భారీ వర్షాలతో గోదావరికి పెరగనున్న ఇన్‌ఫ్లో
- సముద్రం అల్లకల్లోలంతో కాకినాడ పోర్టులో బియ్యం ఎగుమతులకు బ్రేక్
- ఆఫ్రికాకు వెళ్లాల్సిన ఆరు షిప్‌ల్లో నిలిచిన లోడింగ్
- ఉప్పాడతోపాటు కోనసీమలో తీరం వెంబడి ఎగసిపడుతున్న అలలు

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా గురువారం రోజంతా ముసురేసింది. అక్కడక్కడ భారీ నుంచి ఓ మోస్తరు వర్షం కురిసింది. అయితే ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం బలపడి రెండు రోజుల్లో తీవ్ర అల్పపీడనంగా మారనున్నట్లు వాతావరణశాఖ హెచ్చరించింది. దీని ప్రభావంతో రాబోయే రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురవనున్నట్టు వెల్లడించింది. మరోపక్క ఒడిషా, ఛత్తీస్‌గడ్ పరిసర ప్రాంతాల్లోను భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున గోదావరిలోకి ఇన్‌ఫ్లో మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించింది. మరోపక్క అల్పపీడనం ప్రభావంతో కాకినాడ, కోనసీమ జిల్లాల్లో తీరం అల్లకల్లోలంగా మారింది. ఉప్పాడ, అల్లవరం, అంతర్వేది వద్ద అలల ఉధృతి భారీగా పెరిగింది. రాకాసి అలలు అంతెత్తున ఎగసిపడుతున్నాయి. ఉప్పాడ వద్ద అయితే సముద్రం ముందుకు రావడంతో మత్స్యకార గ్రామాల్లోకి రెండో రోజు కూడా నీరు చేరింది. అయితే తీవ్ర అల్పపీడనంగా ముదిరితే కెరటాల తీవ్రత మరింత పెరగనుంది. మరోపక్క సముద్రంలోపల ఈదురు గాలులు అధికంగా ఉండడంతో కెరటాల ఉధృతి అధికంగా ఉంది. అటు కాకినాడలో రోజంతా వాన కురవడంతో పోర్టులో బియ్యం ఎగుమతులు నిలిచిపోయాయి. ఆఫ్రికా దేశానికి బియ్యం ఎగుమతి చేయడానికి ఆరు నౌకలు కొన్ని రోజుల కిందట పోర్టుకు వచ్చాయి. అయితే అలల తీవ్రత, వర్షం కారణంగా బియ్యం లోడింగ్ ఆగిపోయింది. మరో నాలుగు రోజులు ఇదే పరిస్థితి కొనసాగుతుందని అధికారులు అంచనా వేశారు. ఇదిలాఉంటే అల్పపీడనం ప్రభావంతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో వర్షం కురిసింది. కాకినాడ జిల్లా రౌతులపూడిలో అత్యధికంగా 2.8సెంటీమీటర్లు, శంఖవరం 2, కాకినాడ రూరల్ 1.7, పెద్దాపురం 1.2 సెంటీమీటర్లు కురవగా, మిగిలిన అన్ని మండలాల్లో మి.మి.లో వర్షపాతం నమోదైంది. కోనసీమ జిల్లా రామచంద్రపురంలో 1.2 సెంటీమీటర్లు, రాజోలు 1.1, మండపేట 1.1, తూర్పుగోదావరి జిల్లా కడియం మండలంలో 1.1 సెంటీమీటర్ల చొప్పున వర్షం కురవగా, మిగిలిన అన్ని మండలాల్లో మి.మి. చొప్పున వర్షం కురిసింది. అటు ముసురు వాతావరణంతో పగటి ఉష్ణోగ్రతలు పడిపోయి చలివాతావరణం కొనసాగింది.

కోనసీమ జిల్లావ్యాప్తంగా..

అమలాపురం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమలో రెండు రోజుల నుంచి వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. జిల్లావ్యాప్తంగా ఓ మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. రానున్న మూడు రోజులపాటు కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ ఇప్పటికే హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం బలపడి తుఫానుగా మారే ప్రమాదం ఉండడంతో జిల్లాలోని తీర ప్రాంతం వెంబడి అలెర్ట్ ప్రకటించారు. బలమైన గాలులు వీస్తూ సముద్రం అల్లకల్లోలంగా మారుతుండడంతో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని ఇప్పటికే వాతావరణశాఖ ఆదేశాలు జారీచేసింది. దీనికితోడు ఈదురు గాలులతో కూడిన వర్షపు జల్లులు గురువారం నుంచి జిల్లావ్యాప్తంగా కురుస్తుండడంతో ప్రజలు కూడా ఇళ్లకే పరిమితం అవుతున్నారు. వాతావరణంలో చలి తీవ్రత కూడా పెరిగింది. చెదురుమదురుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఖరీఫ్ సేద్యానికి సిద్ధమవుతున్న అన్నదాతలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

ఉధృతంగా అలలు

అల్లవరం, జూలై 24(ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావం వల్ల సముద్రతీరం అలలతో కల్లోలంగా మారింది. అల్లవరం మండలం ఓడలరేవు, కొమరగిరిపట్నం, నక్కా రామేశ్వరం తీర ప్రాంతాల్లో సముద్రపు అలలు ఉవ్వెత్తున ఎగసిపడుతూ తీరం వెంబడి ఇసుక తిన్నెలపైకి చొచ్చుకు వస్తున్నాయి. భారీ గాలులులకు తోడు తీరంలో అలల ఉధృతి కొనసాగుతుంది. తీరం వెంబడి అలల కారణంగా భారీగా తీరభూమి కోతకు గురవుతుంది. తీరం వెంబడి ఆక్వా చెరువులకు అలలతో ముప్పు పొంచి ఉంది.



ఓడలరేవు తీరంలో ఎగసిపడుతున్న అలలు

విభజన విన్నపాలు.. వినేదెవరు?



- జిల్లాల పునర్విభజనపై మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు
- డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో సమస్యాత్మకంగా పలు అంశాలు
- నియోజకవర్గాలు ఇక్కడ.. ఆ రెండు మండలాలు అక్కడ..
- అముడా విభజనలో అంతులేని నిర్లక్ష్యం
- ఉపసంఘం నిర్ణయంపై జిల్లావాసుల ఎదురుచూపులు

(అమలాపురం-ఆంధ్రజ్యోతి)

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏర్పడ్డ నూతన జిల్లాలను మళ్లీ పునర్విభజించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో కొత్తగా ఆవిర్భవించిన జిల్లాల్లో చేర్పులు, మార్పులపై ఊహాగానాలు మొదలయ్యాయి. ఇప్పటికే తమ ప్రాంతాలను పక్క జిల్లాలో కలపాలని ప్రభుత్వానికి తీర్మానాలు చేసి పంపిస్తున్నారు. ఈ నేపథ్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆవిర్భావ సమయంలో గత వైసీపీ ప్రభు త్వం కొన్ని మండలాలను పక్క జిల్లాల్లో కలుపుతూ చేసిన విభజన నిర్ణయాన్ని పునఃసమీక్షించాలంటూ ప్రజలు గళం విప్పుతున్నారు.

జిల్లాల పునర్విభజనతోపాటు మండలాలు, డివిజన్లు, సరిహద్దులు, చేర్పులు, మార్పులు వంటి అంశాలపై అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఏడుగురు మంత్రివర్గ సభ్యులతో కూడిన ఉపసంఘాన్ని నియమిస్తూ తీసుకున్న నిర్ణయంతో ప్రజల్లో విభజన మార్పులపై మళ్లీ ఆశలు చిగురించాయి. దీంతో తమ ప్రాంతాలను ఏయే ప్రాంతాల్లో విలీనం చేయాలనే దానిపై ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తెచ్చి పోరాటాలకు కొన్ని కీలక ప్రాంతాల ప్రజలు సమాయత్తం అవుతున్నారు.

విభజన కోసం.. మంత్రివర్గ ఉపసంఘం

సార్వత్రిక ఎన్నికల సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు ఎన్నికల ప్రచార సమయంలో కొత్త జిల్లాల ఏర్పాటులో ఉన్న లోపాలను ప్రసంగాల్లో ప్రస్తావించడంద్వారా వాటిని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సరిచేస్తానంటూ ఆనాటి సభల్లో ఇచ్చిన హామీలు ఇప్పుడు ఆచరణలో అమలుకు శ్రీకారం చుడుతున్నారు. మంత్రి మండలి సమావేశంలో జిల్లాల పునర్విభజనలో లోపాలను సరిదిద్దేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఏడుగురు సభ్యులతో వీటిపై అధ్యయనం చేసేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించి త్వరితగతిన మార్పులు, చేర్పులకు సిఫార్సులు చేయాల్సింది గా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకటించింది.

ఆ రెండు మండలాలు.. కాకినాడలో..

అమలాపురం ఎస్సీ రిజర్వుడు లోక్‌సభ నియోజకవర్గ పరిధిని అంబేడ్కర్ కోనసీమ జిల్లాగా పరిగణించాలనేది కొందరు ముఖ్యనేతల వాదన. ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని తాళ్లరేవు మండలాన్ని పక్కనే ఉన్న కాకినాడ జిల్లాలో గత ప్రభుత్వం కలిపింది. కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రాతినిథ్యం వహించే రామచంద్రపురం నియోజకవర్గంలోని కాజులూరు మండలాన్ని కాకినాడ జిల్లాలో కలిపింది. ఈ రెండు మండలాలను తిరిగి అమలాపురం లోక్‌సభ పరిధిలోకి వచ్చేలా కోనసీమ జిల్లాలో విలీనం చేయాలన్నది జిల్లావాసుల డిమాండ్. ఎందువల్ల అంటే తాళ్లరేవు మండల పరిధిలోని చమురు సంస్థలైన రిలయన్స్, జీఎస్‌పీఎస్ నుంచి వంటి భారీ పెట్రోలియం ఉత్పత్తి సంస్థలు కాకినాడ జిల్లా పరిధిలోకి వెళ్లడంవల్ల సీఎస్ఆర్ నిధులు ఆ జిల్లాకు మళ్లిపోతున్నాయి. దీనివల్ల కోనసీమ జిల్లా అభివృద్ధి కుంటుపడుతోంది. ఈ నేపథ్యంలో ఆ రెండు మండలాలను కోనసీమ జిల్లాలో విలీనం చేయాలని ప్రజల డిమాండ్.

మండపేటను 'తూర్పు'లో కలపాలని..

మండపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న వివిధ మండలాలను పక్కనే ఉన్న తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయాలని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ మార్పు చేయిస్తానని ఎన్నికల సమయంలోను ప్రజలకు ఆయన హామీ ఇవ్వగా.. ఇప్పుడు ప్రభుత్వం చేసిన ప్రకటనతో రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటికే ఇటీవల జరిగిన నియోజకవర్గ స్థాయి మహానాడులో మండపేట నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయాలని టీడీపీ అధినేత చంద్రబాబును కోరుతూ తీర్మానం కూడా ఆమోదించారు. మండపేటను తూర్పుగోదావరిలో విలీనం చేయాలనే ప్రతిపాదనకు ఆమోద ముద్ర పడితే అమలాపురం లోక్‌సభ నియోజకవర్గ పరిధి విచ్ఛిన్నమై గందరగోళానికి దారితీసే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు.

అముడా విభజనలో లోపాలు

వాస్తవానికి కోనసీమజిల్లా మూడురెవెన్యూ డివిజన్లు, 22 మండలాల పరిధితో విస్తరించి ఉంది. ఇటీవలే జిల్లాల పునర్విభజనలో జిల్లా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆవిర్భవించింది. ఆ తర్వాత అముడాను ఏర్పాటు చేస్తూ గత ప్రభుత్వం అప్పట్లో ఉత్తర్వులిచ్చింది. జిల్లాలో మూడు మున్సిపాలిటీలు, ఒక నగర పంచాయతీ, 22 మండలాల పరిధిలో ఉన్న రెవెన్యూగ్రామాలతో అముడాను ఏర్పాటు చేయాల్సి ఉన్నా ఆదాయ వనరులు సమకూరే ప్రాంతాలను రాజకీయ లబ్ధికోసం రాజమహేంద్రవరం అర్బన్ డెవలెప్మెంట్ అథారిటీ (రుడా)లో కొన్నింటిని విలీనం చేయడం ద్వారా ఈప్రాంత అభివృద్ధికి గండి కొట్టారు. అప్పట్లో 11 మండలాల్లోని 120 రెవెన్యూ గ్రామాల తోపాటు అమలాపురం మున్సిపాలిటీ,ముమ్మిడివరం నగర పంచాయతీలతో నోటిపై చేశారు. తర్వాత 359.91 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో ఆరు మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాల అదనపు విస్తీర్ణాన్ని చేర్చింది. దీంతో అమలాపురం అర్బన్ డెవలెప్మెంట్ అథారిటీ ఏరియా మొత్తం 1256.07 చదరపు మీటర్లతో ఏర్పడింది. కానీ కొన్నికీలక ప్రాంతాలను విస్మరించడం, మరికొన్నింటిని రుడాలో కలపడం వంటి పరిణామాలతో అముడాకు అంతులేని ఆర్థిక కష్టాలు ప్రారంభమయ్యాయి. అముడాతోపాటు రుడాలో కూడా మండపేట మున్సిపాల్టీ, రూరల్ మండల పరిధిలోని గ్రామాలు కొన్నింటికి గతవైసీపీ ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. రామచంద్రపురం పురపాలక సంఘంతోపాటు ఆలమూరు, ఆత్రేయపురం, కె.గంగవరం, కపిలేశ్వరపురం, మండపేటరూరల్, రావులపాలెం, రాయవరం మండలాల్లోని రెవెన్యూ గ్రామాలన్నింటినీ రాజకీయ లబ్ధి కోసం రాజమహేంద్రవరం అర్బన్ డెవలెప్మెంట్ అథారిటీలో అప్పట్లో విలీనం చేయడంవల్ల రుడాకు ఆదాయ వనరులు పెరిగాయి.

రెవెన్యూ డివిజన్.. పోలీస్ సబ్‌డివిజన్ వేర్వేరు

కోనసీమ జిల్లాలోని డివిజన్ల విభజనలోను అప్పటి వైసీపీ ప్రభుత్వం తమ పాలకులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంది. అమలాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో ముమ్మిడివరం, అమలాపురం, రాజోలు నియోజకవర్గాలతో ఏర్పాటైంది. పోలీసు సబ్ డివిజన్ వచ్చేసరికి మరోవిధంగా విభజన చేశారు. కొత్తపేట పోలీసు సబ్ డివిజన్ పరిధిలోకి రాజోలు నియోజకవర్గం మొత్తాన్ని చేర్పడంతో డివిజన్‌వారీగా పోలీసు, రెవెన్యూ మధ్య సమన్వయ లోపం తలెత్తుతోంది. కొత్తపేట పోలీసు సబ్ డివిజన్ పరిధిలో కొత్తపేట, పి.గన్నవరం, రాజోలు నియోజకవర్గాలు విలీనం కావడంతో ఈ సమస్య ఉత్పన్నమైంది. కొత్తపేట రెవెన్యూ సబ్‌డివిజన్‌గా కొత్తపేట, పి.గన్నవరం నియోజకవర్గాలకే పరిమితం చేశారు. రెవెన్యూ, పోలీసు సబ్‌డివిజన్లు ఒకే పరిధిలో ఏర్పాటయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిల్లావాసులు కోరుతున్నారు.

రవాణాశాఖ వినూత్న ప్రచారం

- 'నాన్నకు ఇచ్చిన మాటకోసం.. అమ్మకు వేసిన ఒట్టు కోసం..' అంటూ రహదారి భద్రతపై ప్రతిజ్ఞ



రహదారి భద్రతపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేస్తున్న ఆర్డీవో మాధవి, ఆర్టీవో శ్రీనివాసరావు

అమలాపురం టౌన్, జూలై 24(ఆంధ్రజ్యోతి): నాన్నకు ఇచ్చిన మాట కోసం.. అమ్మకు వేసిన ఒట్టు కోసం నేటి నుంచి నేను రహదారి భద్రతా నియమాలు పాటిస్తాను విధిగా శిరస్త్రాణం ధరిస్తానని ప్రతిజ్ఞ చేస్తూ జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో గురువారం నుంచి విస్తృత ప్రచారం చేపట్టారు. అమలాపురం విద్యానిధి విద్యాసంస్థల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి అమలాపురం ఆర్డీవో కె.మాధవి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బైకుపై కళాశాలకు వచ్చి ప్రతి విద్యార్థి డ్రైవింగ్ లైసెన్సుతో పాటు విధిగా హెల్మెట్ ధరించాలని ఆమె పిలుపునిచ్చారు. జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రోడ్డుప్రమాదాల బారిన పడకుండా తల్లిదండ్రులు సైతం బాధ్యత తీసుకోవాలని సూచించారు. త్వరలోనే రహదారి భద్రతపై అన్ని కళాశాలల్లోను అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. నాన్నకు ఇచ్చిన మాటకోసం అంటూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ ఏబీ నాయుడు, మోటారు వెహికల్ ఇనస్పెక్టర్లు రవికుమార్, జ్యోతి సురేష్, కౌశిక్ పాల్గొన్నారు.

ఆగస్టు 15 వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

- వివిధ శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్ సూచన

అమలాపురం, జూలై 24(ఆంధ్రజ్యోతి): వచ్చే స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి అన్నిశాఖల అధికారులు సమాయత్తం కావాలని కలెక్టర్ మహేష్‌కుమార్ సూచించారు. గతం కంటే భిన్నంగా ఈసారి వేడుకలు వినూత్న తరహాలో నిర్వహణకోసం అందరూ శ్రమించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 15 వేడుకల ఏర్పాటుపై జిల్లాస్థాయి అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. ప్రతి ఈవెంట్ నిర్దీత వ్యవధిలో నిర్వహించాలని, ఇందుకోసం ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. సంక్షేమశాఖలు తమ పరిధిలోని సంక్షేమ పథకాల అమలు తీరును ప్రస్ఫుటంగా ప్రతిబింబించేలా శకటాలు రూపొందించి ప్రదర్శించాలని సూచించారు. పోలీసుశాఖ జాతీయ పతాక కవాతు, గౌరవ వందనం స్వీకరణ, జీఎంసీ బాలయోగి స్టేడియంలో పెరేడ్ నిర్వహణ, విద్యాశాఖ సాంస్కృతిక కార్యక్రమాలు, పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. విధుల్లో ఉత్తములుగా పని చేసిన వారికి ప్రశంసా పత్రాలు ఇచ్చేందుకు త్రిసభ్య కమిటీని నియమించామన్నారు. పెరేడ్‌వద్ద వైద్య ఆరోగ్యశాఖ శిబిరం నిర్వహించాలని, ఇన్‌చార్జి మంత్రి ప్రసంగం కోసం జిల్లా అభివృద్ధి, సంక్షేమ సందేశాన్ని గణాంక, డీపీఆర్వో తయారు చేయాలని సూచించారు. జేసీ టి.నిషాంతి, ఎస్పీ బి.కృష్ణారావు, డీఆర్వో రాజకుమారి పాల్గొన్నారు.

అగ్రిస్టాక్ డిజిటల్ కార్డుతో రైతులకు మేలు

రైతుల గుర్తింపు భూరికార్డుల వంటి డేటా, పథక ప్రయోజనాలను సమగ్రపరిచే సాంకేతిక డిజిటల్‌వ్యవస్థను ఆధార్‌కార్డు మాదిరిగా 11అంకెలతో డిజిటల్ నెంబరును కేటాయిస్తారని కలెక్టర్ మహేష్‌కుమార్ వెల్లడించారు. గురువారం వ్యవసాయ అనుబంధశాఖలైన ఉద్యాన, పశుసంవర్ధక మత్స్య శాఖలఅధికారులతో వీసీ నిర్వహించారు. అగ్రిస్టాక్ డిజిటల్ విధివిధానాలపై అవగాహన కల్పించారు.

పంటల బీమా... ప్రకృతి వైపరీత్యాల కారణంగా వరి తదితర పంటలకు నష్టం జరిగినప్పుడు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించిన రైతులకు అండగా నిలుస్తోంది. రుణాలు తీసుకున్న రైతులకు బ్యాంకులు, సొసైటీలు బీమా ప్రీమియం వసూలు చేసి చెల్లిస్తారు. మిగిలిన రైతులు మాత్రం సచివాలయాలు, పోస్టాఫీసుల ద్వారా, ఆన్‌లైన్‌లో నేరుగా చెల్లించే అవకాశం ఉంది. పంటల బీమాపై వ్యవసాయ శాఖ ప్రచారం చేస్తున్నా రుణాలు తీసుకోని రైతులు అంతగా ఆసక్తి చూపించట్లేదు. ఫలితంగా ఏదైనా నష్టం జరిగినప్పుడు అన్నదాతలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.



రైతులకు ధీమా

- సకాలంలో ప్రీమియం చెల్లిస్తే అండగా నిలుస్తుంది
- దిగుబడి ఆధారంగా పంటలకు బీమా వర్తింపు
- వరికి గ్రామం యూనిట్‌గా అమలు
- రుణాలు తీసుకుంటే బ్యాంకులు, సొసైటీల ద్వారా ప్రీమియం చెల్లింపు
- మిగిలిన రైతులు సచివాలయాల ద్వారా చెల్లించే అవకాశం
- వరికి ఆగస్టు 15 చివరి తేదీ

(పిఠాపురం-ఆంధ్రజ్యోతి)

గత ప్రభుత్వ హయాంలో అస్తవ్యస్తంగా మారిన పంటల బీమా పథకాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గాడిలో పెట్టింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై) పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని నిర్ణయించింది. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నాయి. అమలు బాధ్యతను జిల్లాల వారీగా ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించారు. కాకినాడ, తూర్పు గోదావరి, అల్లూరి సీతారామరాజు జిల్లాల పరిధిలో పంటల బీమా పథకాన్ని ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ అమలు చేయనుంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఈ పథకాన్ని టాటా ఏఐజీ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అమలు చేస్తారు. వీరు నోడల్ ఏజెన్సీలుగా ఉండి రైతుల నుంచి ప్రీమియం వసూలు, నష్టాలు జరిగినప్పుడు పరిహారం చెల్లిస్తారు.

వర్తింపు ఇలా ...

జిల్లాల వారీగా ఎంపిక చేసిన పంటలకే బీమా వర్తింపచేస్తున్నారు. కాకినాడ, తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో దిగుబడి ఆధారిత బీమా అమలులో ఉంది. వరి తదితర పంటలకు బీమా మొత్తానికి 1.5 నుంచి 2 శాతం వంతున రైతులు ప్రీమియంగా చెలిస్తే సరిపోతుంది. వరి పంటకు గ్రామం యూనిట్‌గా బీమాను అమలు చేస్తారు. పంట కోత ప్రయోగాల ద్వారా లెక్కించిన వాస్తవ దిగుబడిని, గత ఏడు సంవత్సరాల ఆధారంగా లెక్కించిన సగటు దిగుబడిని పోల్చి ఏ మేరకు దిగుబడి తగ్గిందో అంతమేర శాతాన్ని పరిహారంగా చెల్లిస్తారు. ఇందుకు ప్రతి గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని దిగుబడి లెక్కలు వేస్తారు.

ఎలా చెల్లించాలి

పంటలకు ప్రభుత్వం, బీమా సంస్థలు నిర్దేశించిన ప్రీమియంలో రైతు వాటాను చెల్లించి పంటల బీమా పొందవచ్చు. ఇందుకు రైతులతో పాటు కౌలు రైతులూ అర్హులే. ఏయే పంటలకు బీమాను వర్తింపచేశారో ఆ పంటలకు సంబంధించి బ్యాంకులు, సొసైటీలు ద్వారా రుణం పొందినప్పుడు వారే బీమా ప్రీమియం వసూలు చేసి ఇన్సూరెన్స్ కంపెనీకి చెల్లిస్తారు. ఒకవేళ బీమా మంజూరైతే సంబంధిత రైతు రుణ ఖాతా ద్వారా పరిహారం చెల్లిస్తారు.

రుణాలు తీసుకోని రైతులు, కౌలు రైతులు గ్రామ, వార్డు సచివాలయాలు, పోస్టాఫీసుల ద్వారా ప్రీమియం చెల్లించి బీమా చేయించుకోవాలి. ఇందుకు రైతులు తమ ఆధార్ కార్డు, భూమి పాస్ పుస్తకం, లేదా కౌలు రైతు కార్డు, పంట వేసినట్టు ధ్రువపత్రం, బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలి. లేకుంటే నేషనల్ క్రాఫ్ ఇన్సూరెన్స్ (ఎన్‌సీఐపీ) పోర్టల్ ద్వారా రైతులే నేరుగా తమ వివరాలు నమోదు చేసి ప్రీమియం చెల్లించవచ్చు. పంట నష్టం జరిగి పరిహారం వస్తే వారు ఇచ్చిన బ్యాంకు ఖాతాకు జమ చేస్తారు. బీమా చేసిన పంటల వివరాలు ఈ-క్రాప్‌లో సక్రమంగా నమోదయ్యాయో లేదో రైతులు తప్పనిసరిగా చూసుకోవాలి.

స్పందన అంతంతమాత్రమే

పంటల బీమా పథకానికి ప్రీమియం చెల్లించడం ద్వారా సాగుకు ధీమా ఏర్పడుతుందని వ్యవసాయ శాఖ విస్తృత ప్రచారం సాగిస్తున్నా రైతుల నుంచి అంతంతమాత్రంగానే స్పందన లభిస్తోంది. రుణాలు తీసుకున్న రైతులకు బ్యాంకులు, సొసైటీలే ప్రీమియం వసూలు చేసి చెల్లిస్తున్నందున వారందరికీ బీమా వర్తిస్తోంది. వీరికి రెండు, మూడు రెట్లు అధికంగా రుణాలు తీసుకోని రైతులు ఉంటారు. వీరిలో కనీసం ఒక శాతం మంది రైతులు కూడా ఇప్పటిదాకా ప్రీమియం చెల్లించలేదు. గతంలో లెక్కలను పరిగణలోకి తీసుకున్నా వీరిది ఎప్పుడూ 3-4శాతం లోపుగానే ఉంది.

మిగిలిన పంటలకు నెలాఖరు వరకే

ఎంపిక చేసిన వరి కాకుండా మిగిలిన పంటలకు పంటలకు రైతులు బీమా చేయించుకునేందుకు ఈ నెలాఖరులోగా ప్రీమియం చెల్లించాలి. వరికి మాత్రం ఆగస్టు 15 వరకు అవకాశం ఉంది. బ్యాంకులు, సొసైటీల ద్వారా రుణాలు తీసుకునే రైతులకు ఇదే గడువు వర్తిస్తుంది. కాకినాడ జిల్లాలో వరికి ఎకరానికి రూ.769.23, తూర్పు గోదావరి జిల్లాలో రూ.576.92, అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో రూ.646.15 ప్రీమియంగా చెల్లించాల్సి ఉంటుంది. ఆయా జిల్లాల పరిస్థితుల ఆధారంగా ప్రీమియం, రైతు వాటాగా చెల్లించాల్సిన మొత్తాలను నిర్ధారించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మాత్రం ఎకరాకు కేవలం రూ.76 చెల్లిస్తే సరిపోతుంది.

సకాలంలో ప్రీమియం చెల్లించాలి

పి.స్వాతి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకురాలు, పిఠాపురం



ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వరి సాగు చేసే రైతులు సకాలంలో ప్రీమియం చెల్లించడం ద్వారా ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో చేరవచ్చు. ప్రకృతి వైపరీత్యాలు, వరదల కారణంగా పంటలకు నష్టం జరిగితే గ్రామం యూనిట్‌గా అంచనాలు వేసి పరిహారాన్ని ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా చెల్లిస్తారు. దీనివల్ల రైతులకు పంటలపై పెట్టే పెట్టుబడికి భరోసా లభిస్తుంది. రుణాలు తీసుకున్న రైతులు బ్యాంకులు, సొసైటీలు ద్వారా తీసుకోని రైతులు సచివాలయాలు, రైతు సేవా కేంద్రాల ద్వారా ఈ ప్రీమియాన్ని ఆగస్టు 15వ తేదీలోగా చెల్లించాలి.

జిల్లా	పంట	బీమా యూనిట్	బీమా మొత్తం (ఎకరా/హెక్టారు)	రైతుల వాటా (శాతం)	ప్రీమియం మొత్తం (ఎకరా/హెక్టారు)
కాకినాడ	వరి	గ్రామం	38,462/95,000	2.00	769.23/1900.00
తూర్పు గోదావరి	వరి మినుము	గ్రామం మండలం	38,462/95,000 20,243/50,000	1.50 1.50	76.92/1425.00 303.64/750.00
అల్లూరి	వరి మొక్కజొన్న రాగి పసుపు	గ్రామం మండలం మండలం జిల్లా	42,510/1,05,000 33,401/82,500 17,206/42,500 89069/2,20,000	1.52 1.50 1.50 1.50	646.15/1596.00 501.01/1237.50 258.10/637.50 1336.03/3300.00
కోనసీమ	వరి	గ్రామం	38,000		76.00

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో నివసిస్తున్న ప్రజలు వారి సమస్యలపై ఇక నుంచి కార్యాలయాలకు వెళ్లాల్సిన పనిలేదు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అనేక పౌర సేవలను ఇప్పటికే అందుబాటులోకి తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం 'పుర మిత్ర' యాప్‌కు రూపకల్పన చేసింది. ఏఐ సహకారంతో రూపొందించిన ఈ యాప్ పుర పౌరులకు అందుబాటులోకి వచ్చింది.



పౌరుల సేవలో పుర మిత్ర

- ఇక ఇంటి నుంచే దరఖాస్తులు, ఫిర్యాదులు
- అందుబాటులోకి వాట్సాప్ యాప్

కార్పొరేషన్ (కాకినాడ), జూలై 24 (ఆంధ్రజ్యోతి): పుర మిత్ర యాప్ అందుబాటులోకి రావడంతో దరఖాస్తులు ఇచ్చేందుకు మున్సిపల్ కార్యాలయాలకు వెళ్లవలసిన అవసరం లేదు. క్యూలైన్లలో వేచి ఉండక్కర్లేదు. ఇంట్లోనే కూర్చుని ఫిర్యాదు చేయొచ్చు. ఇతర సేవలు పొందవచ్చు. ప్రస్తుతం ప్రతి సోమవారం పురపాలక కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అక్కడికి వెళ్లి అధికారులకు వినతిపత్రాలు అందజేస్తున్నారు. అయితే ప్రభుత్వం ఇప్పుడు పురమిత్ర యాప్‌లోనే ఫిర్యాదు చేసే అవకాశం కల్పించింది. పన్ను చెల్లింపులు, జనన, మరణ, వివాహ ధ్రువీకరణ పత్రాలు పొందడంతో పాటు అన్ని రకాల బిల్లులను ఈ యాప్ ద్వారా చెల్లించే వెసులుబాటు కల్పించారు.

150 రకాల సేవలు

మొబైల్‌లో ప్లే స్టోర్‌కి వెళ్లి పురమిత్ర యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఇందులో రెవెన్యూ, ప్రజారోగ్యం, తాగునీరు, పట్టణ ప్రణాళికా విభాగం, ప్రజారోగ్యం, ఇంజనీరింగ్, అకౌంట్స్, పరిపాలనా విభాగం పొందుపరిచారు. దశలవారీగా 150 రకాల సేవలను పురమిత్ర యాప్ ద్వారా వినియోగించుకునే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పురప్రజలకు కల్పించింది.

చిత్రం తీసి.. వాయిస్ రికార్డింగ్..

ఆయా ప్రాంతాల్లో సమస్యకు సంబంధించిన చిత్రాన్ని తీసి.. వాయిస్ రికార్డు చేస్తే అక్షరాలు టైప్ అయ్యేలా యాప్ రూపొందించారు. పంపిన సమస్యకు సంబంధించిన సమాచారం సంబంధిత విభాగ అధిపతులకు నేరుగా చేరుతుంది. ఆ సమస్య తీవ్రతను బట్టి పరిష్కరించేందుకు మూడు నుంచి 15 రోజులు, గరిష్ఠంగా 30 రోజుల వ్యవధి నిర్ణయించారు.

పరిష్కరించకపోతే...

పురమిత్ర యాప్‌లో పొందుపరిచిన సమస్యను సంబంధిత అధికారి గడువులోగా పరిష్కరించాలి. ఆ చిత్రాన్ని యాప్‌లో అధికారి అప్‌లోడ్ చేయాలి. ఈ విధానం వల్ల ఫిర్యాదుదారులు పురోగతి తెలుసుకునేందుకు వీలవుతుంది. ఒకవేళ అధికారి స్పందించి సమస్యపై పరిష్కరించకపోతే అది పైస్థాయి అధికారి పరిగణలోకి వెళ్తుంది. ఆపై సంబంధిత అధికారి బాధ్యుడు అయ్యేలా యాప్‌ను రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసింది.

ప్రచారానికి నోచుకోని యాప్

ప్రభుత్వం ఈ యాప్‌ను మంచి ఉద్దేశ్యంతో తీసుకొచ్చినప్పటికీ తగిన ప్రచారం లేక ప్రజలకు అందుబాటులోకి రావట్లేదు. వారు పలు సమస్యలపై ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వినతులు అందిస్తున్నారు. ఇలాంటి యాప్ ఒకటి అందుబాటులోకి వస్తే ప్రజల నుంచి మరిన్ని సమస్యలు అందుకోవాల్సి ఉంటుందని భయంతో అధికారులు గోప్యంగా ఉంచుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం తగిన ప్రచారం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

చేపలవేటలో టిండాల్ కమ్ డ్రైవర్ కోర్సులో శిక్షణ

ఎస్ఐఎఫ్‌టీ ప్రిన్సిపాల్ అంజలి

కాకినాడ సిటీ, జూలై 24(ఆంధ్రజ్యోతి): ఆధునిక సాంకేతిక పద్ధతుల ద్వారా యంత్రపు నావ, బోటులో చేపలవేట సాగించేవారికి టిండాల్ కమ్ డ్రైవర్ కోర్సులో ఏడాది పాటు శిక్షణ ఇస్తున్నట్టు రాష్ట్ర మత్స్య సాంకేతిక పరిజ్ఞాన సంస్థ(ఎస్ఐఎఫ్‌టీ) ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అంజలి తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 74వ బ్యాచ్ ప్రారంభమవుతుందన్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు, పుదుచ్చేరి నుంచి అర్హులైన అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆగస్టు 7వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా పూర్తి చేసిన దరఖాస్తుతో పాటు సంబంధిత సర్టిఫికెట్ల జెరాక్స్‌లు జతపరచి ఆయా జిల్లాల మత్స్యశాఖ అధికారి వారి కార్యాలయంలో అందజేయాలన్నారు. నేరుగా కూడా ఈ కార్యాలయానికి అందేటట్టు పోస్టల్ ద్వారా పంపవచ్చన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులు ఆగస్టు 22వ తేదీ ఉదయం 10గంటలకు కాకినాడ జగన్నాథపురంలోని రాష్ట్ర మత్స్య సాంకేతి పరిజ్ఞాన సంస్థలో ఒరిజనల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. ధరకాస్తు నమూనా, పూర్తి వివరాలు ఈ నెల 25వ తేదీ నుంచి వెబ్‌సైట్‌లో లభ్యమవుతాయని ప్రిన్సిపాల్ అంజలి పేర్కొన్నారు.

ప్రభుత్వ డ్రైవర్ల సంఘంలో అక్రమాలు

- విచారణ చేయాలి.. నిబంధనల ప్రకారం ఎన్నికలు జరిపించాలి
- కాకినాడ జిల్లా కలెక్టర్‌కు డ్రైవర్ల వినతి


కలెక్టర్ షాన్‌మోహన్‌కు వినతిపత్రం ఇస్తున్న ప్రభుత్వ వాహనాల డ్రైవర్లు

కలెక్టరేట్(కాకినాడ), జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఏపీ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా శాఖలో గత పాలకవర్గం పాల్పడిన అక్రమాలపై విచారణ జరిపించాలని ప్రభుత్వ డ్రైవర్లు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం ప్రభుత్వ డ్రైవర్లు సరిపల్లి కృష్ణవర్మ, జి.రాంబాబు, కె.రవికుమార్, పి.శ్రీనివాస్‌లు కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. గత పాలకవర్గంలో ఉన్న ఎస్.శ్రీనివాసరావు హయాంలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. రూ.1.40 కోట్లకు లెక్కలు చూపించడంలేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. సంఘం నిబంధనల ప్రకారం ఆడిట్ నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలన్నారు. అలాగే ఎనిమిదేళ్ల నుంచి సంఘం ఎన్నికలు నిర్వహించకుండా అడ్డుకుంటున్నారని కలెక్టర్‌కు వివరించారు. ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఎన్నికలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దుర్వినియోగం అయిన సొమ్మును అప్పటి అధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారి నుంచి రికవరీ చేయించాలని ప్రభుత్వ డ్రైవర్లు డిమాండ్ చేశారు.

వాడపల్లి వెంకన్న ఆదాయం రూ.1.52 కోట్లు

హుండీల లెక్కింపు.. బంగారం 47 గ్రాములు, వెండి 1.600 కిలోలు, 24 విదేశీ కరెన్సీ నోట్లు


వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో హుండీ లెక్కింపు నిర్వహిస్తున్న దృశ్యాలు



ఆత్రేయపురం, జూలై 24(ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు సమర్పించిన హుండీ కానుకల లెక్కింపు గురువారం నిర్వహించారు. పర్యవేక్షణాధికారులు డి.సురేష్‌బాబు, డీవీఎస్ఆర్ ప్రసాద్ సమక్షంలో స్వామివారి కానుకలు లెక్కింపు నిర్వహించారు. 28 రోజులకు గాను ప్రధాన హుండీల ద్వారా రూ.1,26,78,200, అన్నప్రసాద హుండీల ద్వారా రూ. 26,12,993 వెరసి రూ.1,52,91,193 ఆదాయం లభించింది. అలాగే బంగారం 47 గ్రాములు, వెండి 1.600 కిలోలు, 11 దేశాల 24 విదేశీ కరెన్సీ నోట్లు హుండీ ద్వారా లభించినట్టు ఆలయ ఉపకమిషనరు నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. ఈ లెక్కింపులో ఆలయ సిబ్బంది, గ్రామస్థులు, చైతన్య గోదావరి బ్యాంకు ఉద్యోగులు, పోలీసులు పాల్గొన్నారు.

ఓవరాల్ చాంపియన్ జీఎస్ఎల్

- జీఎస్ఎల్ మెడికల్ కళాశాలలో ముగిసిన మహిళా గేమ్స్ మీట్
- 24 కళాశాలల నుంచి 547 మంది విద్యార్థినులు హాజరు
- క్రీడలు దేశ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేస్తాయి
- ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి



ఓవరాల్ చాంపియన్‌గా నిలిచిన జీఎస్ఎల్ జట్టు, మాట్లాడుతున్న డాక్టర్ రాధికారెడ్డి



రాజానగరం, జూలై 24(ఆంధ్రజ్యోతి): క్రీడలు దేశ కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింపజేస్తాయని డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికారెడ్డి పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం సమీపంలోని జీఎస్ఎల్ మెడికల్ కళాశాల క్రీడా ప్రాంగణంలో మూడు రోజులుగా జరుగుతున్న డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ పరిధిలోని మెడికల్, డెంటల్ కళాశాలల 25వ మహిళా గేమ్స్ మీట్ గురువారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్ఎస్ మిశ్రా అధ్యక్షత జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభకు రిజిస్ట్రార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. దేశ వ్యాప్తంగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ అన్ని రంగాల్లో ముందంజలో ఉంటే దానిలో జీఎస్ఎల్ మెడికల్ కళాశాల ముందడుగు వేస్తోందన్నారు. జీఎస్ఎల్ సంస్థల చీఫ్ మెంటార్ డాక్టర్ గన్ని భాస్కరరావు మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పనలో రాజీపడేది లేదని డాక్టర్ గన్ని స్పష్టం చేశారు. యూనివర్శిటీ స్పోర్ట్స్ క్లబ్ సెక్రటరీ ఇ.త్రిమూర్తి మాట్లాడుతూ 24 కళాశాలల నుంచి 527 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారని, ఓవరాల్ చాంపియన్ షిప్‌ను జీఎస్ఎల్ మెడికల్ కాలేజీ సొంతం చేసుకుందన్నారు.

విజేతల వివరాలు...

- బాస్కెట్ బాల్ పోటీల్లో జీఎస్ఎల్ మెడికల్ కళాశాల(రాజమహేంద్రవరం) జట్టు విన్నర్‌గా, పీఎస్ఐఎంఎస్(చిన్నఅవుటపల్లి) రన్నర్‌గా, ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాల(గుంటూరు), ఎంఐఎంఎస్ (విజయనగరం) తృతీయ స్థానాలు దక్కించుకున్నాయి.
- వాలీబాల్ పోటీల్లో ఆశ్రమ్ మెడికల్ కళాశాల(ఏలూరు), పీఎస్ఐఎంఎస్ కళాశాలలు సంయుక్తంగా విన్నర్స్‌గా నిలవగా, సిద్ధార్థ మెడికల్ కళాశాల(విజయవాడ), రంగరాయ మెడికల్ కళాశాల (కాకినాడ) మెడికల్ కళాశాలలు తృతీయ స్థానాల్లో నిలిచాయి.
- త్రోబాల్ పోటీల్లో కోనసీమ మెడికల్ కళాశాల(అమలాపురం) విన్నర్‌గా, జీఎస్ఎల్ మెడికల్ కళాశాల(రాజమహేంద్రవరం) రన్నర్‌గా నిలవగా, నారాయణ డెంటల్ కాలేజీ(నెల్లూరు), కోనసీమ డెంటల్ కాలేజీ (అమలాపురం) తృతీయ స్థానంలో నిలిచాయి.
- బ్యాడ్మింటన్ పోటీల్లో జీఎస్ఎల్ మెడికల్ కళాశాల విన్నర్‌గా, రంగరాయ మెడికల్ కళాశాల(కాకినాడ) రన్నర్‌గా నిలిచాయి. జీఎస్ఎల్ డెంటల్ కళాశాల, ఆశ్రమ్ మెడికల్ కళాశాలలకు తృతీయ స్థానం లభించింది.
- బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఆశ్రమ్ మెడికల్ కళాశాల విన్నర్‌గా, సిద్ధార్థ మెడికల్ కళాశాల రన్నర్‌గా నిలిచాయి. అనిల్ నీరుకొండ డెంటల్ కళాశాల(వైజాగ్), మహారాజా మెడికల్ కళాశాల (విజయనగరం)లు తృతీయ స్థానంలో నిలిచాయి.
- చదరంగం పోటీల్లో రంగరాయ మెడికల్ కళాశాల విన్నర్‌గా, సిద్ధార్థ మెడికల్ కళాశాల రన్నర్‌గా నిలిచాయి. ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాల, గవర్నమెంట్ కాలేజీ(గుంటూరు)ల సంయుక్తంగా తృతీయ స్థానం దక్కింది.
- టెన్నిస్ పోటీల్లో ఎన్ఆర్ఐ కళాశాల (చిన్నకాకాని) విన్నర్‌గా, ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాల (వైజాగ్) రన్నర్ కైవశం చేసుకున్నాయి. జీఎస్ఎల్ మెడికల్ కళాశాల, సిద్ధార్థ మెడికల్ కళాశాలలు తృతీయ స్థానంలో నిలిచాయి.
- టేబుల్ టెన్నిస్ పోటీల్లో ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాల(చిన్నకాకాని) విన్నర్‌గా, గాయత్రి మెడికల్ కళాశాల(వైజాగ్) రన్నర్‌గా నిలిచాయి. జీఎస్ఎల్ మెడికల్ కళాశాల, అనిల్ నీరుకొండ మెడికల్ కళాశాలలు సంయుక్తంగా తృతీయ స్థానం దక్కించుకున్నాయని ఎన్టీఆర్ హెల్త్ విశ్వ విద్యాలయం స్పోర్ట్స్ క్లబ్ సెక్రటరీ త్రిమూర్తి తెలిపారు.

సముద్ర తీరంలో అలల ఉధృతి


ఉప్పాడ తీరంలో సముద్ర కెరటాల ఉధృతి

కొత్తపల్లి, జూలై 24(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం ఉప్పాడ తీరంలో అలల ఉధృతి కొనసాగుతోంది. సముద్రం ఉప్పొంగడంతో బుధవారం మాయాపట్నంలో సుమారు 10 మత్స్యకార గృహాలు కొట్టుకొనిపోవడం, సముద్రం నీరు ఇళ్లల్లోకి చేరడం విధితమే. తీరంలో అలల ఉధృతి కారణంగా మత్స్యకారుల్లో కొంత మంది వేటను స్వచ్ఛందంగా విరమించారు. గురువారం అమావాస్య కావడంతో రాత్రిపూట సముద్రం మరింత ఉగ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని మత్స్యకారపెద్దలు చెబుతున్నారు. ఇప్పటికే లోతట్టు ప్రాంతాల మత్స్యకారులు వేట సామాగ్రిని సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టారు.

ఒకేసారి.. ఒకే వేదికపై ఐదు స్వర్ణ పతకాలు

జ్వాలకు గవర్నర్ ప్రత్యేక అభినందన


పతకాలు అందుకుంటున్న జ్వాల

అమలాపురం రూరల్, జూలై 24(ఆంధ్రజ్యోతి): అమలాపురం రూరల్ మండలం నల్లమిల్లి గ్రామానికి చెందిన మోర్త జ్వాల ఒకేసారి ఒకే వేదికపై గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ చేతులమీదుగా ఐదు స్వర్ణ పతకాలు అందుకుంది. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 57వ స్నాతకోత్సవాన్ని గురువారం విజయవాడ సమీపంలోని ఆత్కూరు స్వర్ణభారతి ట్రస్టులో నిర్వహించారు. 2023 బ్యాచ్‌కు చెందిన జ్వాల యూనివర్శిటీ టాపర్‌గా నిలిచింది. దాంతో శ్రీనీలంరాజు గంగాప్రసాదరావు అండ్ కమల గోల్డ్ మెడల్, శ్రీపరిసాయనాది మెమోరియల్ గోల్డ్ మెడల్, మణి మట్లపూడి మెమోరియల్ గోల్డ్ మెడల్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గోల్డ్‌మెడల్, శ్రీరాజా ఇమ్మానియేల్‌రాయల్ కొండేటి గోల్డ్‌మెడల్‌ను ఒకేసారి జ్వాలకు అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్‌తోపాటు జ్వాలను వైస్ చాన్సలర్ వి.శారదజయలక్ష్మి, విశ్రాంత ఐఏఎస్ అధికారులు ఏవీ వేణుప్రసాద్, ఎం.హరిజవహర్‌లాల్ ప్రత్యేకంగా అభినందించారు.

అక్టోబరు 9 నుంచి రెవెన్యూ స్పోర్ట్స్ మీట్

ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కాకి నాడ జిల్లా అధ్యక్షుడు త్రినాథరావు

కలెక్టరేట్ (కాకినాడ), జూలై 24(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా స్థాయి రెవెన్యూ స్పోర్ట్స్ మీట్ నిర్వహణకు కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ అనుమతి ఇచ్చారని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కాకినాడ జిల్లా అధ్యక్షుడు పితాని త్రినాథరావు తెలిపారు. గురువారం ఆయన అసోసియేషన్ సభ్యులతో కలిసి కలెక్టర్‌ను కలిశారు. అనంతరం త్రినాథరావు మీడియాతో మాట్లాడుతూ అక్టోబరు 9 నుంచి 11వ తేదీ వరకు జిల్లా స్థాయి రెవెన్యూ మీట్ నిర్వహిస్తామన్నారు. నవంబరులో స్టేట్ స్పోర్ట్స్ మీట్ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రామ్మోహన్‌రావు, కాకినాడ అర్బన్ తహశీల్దారు జితేంద్ర, ఇతర ప్రతినిధులు సంధ్యారాణి, రమ్య పాల్గొన్నారు.

నిలకడగా గోదావరి ప్రవాహం

2.16లక్షల క్యూసెక్కులు సముద్రంలోకి.. డెల్టా కాలువలకు 9100 క్యూసెక్కులు ..


సముద్రంలోకి ప్రవహిస్తున్న వరదనీరు

ధవళేశ్వరం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ధవళేశ్వరం వద్ద గోదావరి ప్రవాహం నిలకడగా కొనసాగుతుంది. పరివాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాలు వల్ల ఒక మోస్తరు వరద ప్రవాహం గోదావరికి తరలివస్తుంది. గురువారం సాయంత్రానికి కాటన్ బ్యారేజ్ ధవళేశ్వరం, మద్దూరు, ర్యాలీ ఆర్మ్‌లలోని మొత్తం గేట్లను అరమీటరు మేర, విజ్జేశ్వర్ ఆర్మ్‌లోను 39 గేట్లకు గాను 14 గేట్లను .30 మీటర్ల మేర పైకి ఎత్తి 2,16,302 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. ధవళేశ్వరం వద్ద గోదావరి నీటి మట్టం 10.90 అడుగులుగా నమోదయింది.వర్షాలు కురుస్తుండడంతో డెల్టా కాలువలకు నీటి విడుదలను మరింత తగ్గించారు.తూర్పుడెల్టాకు 3300 క్యూసెక్కులు, మధ్యడెల్టాకు 2100 క్యూసెక్కులు, పశ్చిమడెల్టాకు 3700 క్యూసెక్కులు చొప్పున విడుదల చేస్తున్నారు.ఎగువున భద్రాచలం వద్ద 21 అడుగుల వరకు పెరిగిన ఆపై తగ్గుతూ సాయంత్రానికి 20.60 అడుగులకు చేరుకుంది.



కాటేస్తాయి.. జాగ్రత్త!

● పొంచి ఉన్న విషసర్పాల ముప్పు ● జాగ్రత్తగా లేకుంటే ప్రాణాలకే అపాయం ● వరదలు, వర్షాలతో జనావాసాల్లోకి విషసర్పాలు

● ఉమ్మడి జిల్లాలో పెరుగుతున్న పాముకాటు బాధితులు ● నెలలోపు పది మంది వరకు మృతి

విషసర్పాలు మాటేస్తున్నాయి.. జనావాసాల్లోకి వచ్చేస్తున్నాయి.. కాస్త అజాగ్రత్తగా ఉంటే కాటేస్తున్నాయి.. వర్షాలు, వరదల నేపథ్యంలో పాములతో జాగ్రత్తగా ఉండాల్సిన పరిస్థితి. ఇటీవల కాలంలో రెండు, మూడు నెలలుగా అడపాదడపా వర్షాలు పడుతున్నాయి. మామూలు రోజుల్లో కూడా ఒక్కోసారి బయట సంచరించే సర్పాలు వర్షాలు పడేసరికి ఇళ్లలోకి వచ్చేస్తున్నాయి.

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

● డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని అంబాజీపేట మండలం ఇరుసుమండకు చెంది న తోట శ్రీనివాసరావు(58) ముక్కామలలో బొండాలు విక్రయిస్తుంటాడు. ఈనెల 16వ తేదీ రాత్రి ఖాళీ బొండాలు తీస్తున్న సమయంలో వాటిలో ఉన్న రక్తపింజర పాము కాటేసింది. దీంతో అతడు మృతి చెందాడు.

● గోకవరం మండలంలోని కొత్తపల్లికి చెందిన తెంటి రవీనామాధురి(22) పాముకాటుకు గురై మృతి చెందింది. జూన్ 24వతేదీ సాయంత్రం 4 గంటల సమయంలో ఇంటివద్ద దుస్తులు ఉతుకుతుండగా నల్లతాచు కుడికాలిపై కాటువేసింది. వెంటనే తండ్రి శ్రీనివాసరావు ఆమెను రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే ఆమె మృతి చెందింది.

● తాళ్లరేవు మండలం పటవలకు చెందిన వడ్డి సంజన(17) ఈనెల 21న ఉదయం ఇంటి పరిసరాల్లో పాము కాటుకు గురైంది. దీంతో వెంటనే ఆమె తల్లి మోటారుసైకిల్‌పై తాళ్లరేవు సీహెచ్‌సీకితీసుకువెళుతుండగా మార్గంమధ్యలో అపస్మారక స్థితికి చేరింది. తర్వాత చికిత్సపొందుతూ ప్రాణాలు విడిచింది.

● తాజాగా ముమ్మిడివరంలో గురువారం ఓ మహిళ పాముకాటుకు గురైంది. వీరే కాదు.. ఇటీవల కాలంలో అనేకమంది పాము కాటుకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విషసర్పాల బారిన పడేవారి సంఖ్య పెరుగుతోంది. బాధితులకు తక్షణ వైద్యసాయం అందక ప్రాణాలు కోల్పోతున్నారు. ఆస్పత్రుల్లో యాంటీ వీనమ్ మందు అందుబాటులో ఉన్నా, సమయానికి చేరుకోలేక కొందరు, ఆందోళనతో మరికొందరు ప్రాణాలు విడుస్తున్నారు. మంత్రాలు, నాటు వైద్యం అంటూ కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రాణాలకు ముప్పువాటిల్లే పరిస్థితులు తెచ్చుకుంటున్నారు.

పాము కాటుకు గురైన బాధితులను ఆరు గంటలలోపు ఆసుపత్రిలో చేర్చాలి. గాయమైన చోట కట్టు కట్టకుండా శుభ్రంగా కడిగి ఆసుపత్రికి తరలించాలని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం కాకినాడ సెంట్రల్ డ్రగ్ స్టోర్(సీడీఎస్)లో ప్రస్తుతం 4500 వైల్స్ అందుబాటులో ఉన్నాయని, కాకినాడ జీజీహెచ్‌లో 2500 సిద్ధంగా ఉన్నాయని చెబుతున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా జీజీహెచ్‌లు, ఏరియా ఆసుపత్రులు, సీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ, పీహెచ్‌సీలకు మొత్తం 5వేలకుపైగా డోసులు పంపిణీ చేసినట్టు సీడీఎస్ అధికారులు తెలిపారు.

ఇలాగా చేయాలి..

ముఖ్యంగా ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి. పాములు సంచరించడానికి ఆస్కారం లేకుండా చూసుకోవాలి. పరిసరాల్లో పిచ్చిమొక్కలు, పొదలు లేకుండా చేయాలి. రాత్రివేళ బయట కచ్చితంగా లైట్ వేసుకునే వెళ్లాలి. అవసరమైతే టార్చ్ సాయంతో బయటకు రావాలి. దగ్గర్లో ఎవరైనా స్నేక్ క్యాచర్ ఉంటే అతడితో పాములను పట్టివేయించాలి. అనుమానం ఉంటే.. పరిసరాల్లో పాములు రాకుండా రసాయన మందులు పిచికారీ చేయించుకోవాలి. ఇటీవల కాలంలో బైకుల్లోకి, బూట్లలోకి, వాషింగ్‌మెషీన్లలోకి మనం ఏమాత్రం ఊహించని కొన్ని వస్తువుల్లోకి సైతం విషసర్పాలు చేరుతున్నాయి. ఇలాంటి బయట ఉన్న వస్తువులను బాగా పరిశీలించిన తర్వాత మాత్రమే వాడాలి.

వర్షాకాలంలో అధికం..

ఏటా వర్షాకాలం, వరదల సమయాల్లో విషసర్పాల సంచారం ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం వర్షాకాలంలో పాములు పుట్టలు, ఇతర ప్రాంతాలనుంచి బయటకు వస్తుంటాయి. వేడి ప్రాంతాలను ఎంచుకునే సమయంలో నివాసగృహాల చెంతకు చేరుతాయి. ఏటా జూలై నుంచి సెప్టెంబర్ వరకు, గోదావరి వరదల సీజన్‌లో ఎగువ ప్రాంతాల నుంచివచ్చేనీటిలో కొట్టుకొస్తాయి. వీటి ఆవాసాలకు లంకలు అనువుగా ఉండడంతో సర్పాల సంతతిపెరుగుతుంది.

కరిస్తే.. ఇలా చేయాలి..

పాము కరిచిన చోట కట్టుకట్టకూడదు. ఆ ప్రాంతాన్ని సబ్బుతో శుభ్రంగా కడగాలి. కాటు వేసిన భాగంనుంచి విషం తీసేందుకు చాలా మంది ప్రయత్నిస్తుంటారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారు. ఇలా చేయడం అత్యంత ప్రమాదకరం. కరిచిన పామును కచ్చితంగా గుర్తించాలి. అవసరమైతే దాన్ని పట్టుకుని ఆస్పత్రికి తీసుకురావాలి కూడా. అప్పుడే దానికి సంబంధించిన విరుగుడు మందును వైద్యులు ఇచ్చే అవకాశం ఉంది. లేకుంటే అది ఏ జాతికి చెందిన విషసర్పమో తెలియజేయాలి.

పాము కాటుకు వివాహిత మృతి



మృతిచెందిన ప్రవల్లిక(ఫైల్)

ముమ్మిడివరం, జూలై 24(ఆంధ్రజ్యోతి): తెల్లవారుజామున వాకింగ్‌కు వెళ్లిన ఓ వివాహిత పాముకాటుకు గురై మృతి చెందింది. ముమ్మిడివరం నగర పంచాయతీ రాజుపాలేనికి చెందిన యనమదల ప్రవల్లిక (27) గురువారం తెల్లవారుజామున మరో మహిళతో కలిసి ఇంటి నుంచి వాకింగ్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో ఏదో కాటు వేసినట్టు అనిపించడంతో ఆమె పక్కనున్న మహిళకు చెప్పగా కాటువేసిన విషసర్పం వెళ్లిపోవడాన్ని వారు గమనించారు. ఈ విషయాన్ని ఆమె వెంటనే భర్త శివకు ఫోన్‌లో తెలపగా అతని సోదరుడితో కలిసి కారులో ఆమెను హుటాహుటీన ముమ్మిడివరం ప్రభుత్వాసుపత్రికి తరలించగా ఆమె అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. ప్రవల్లికకు భర్త శివ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ మేరకు ముమ్మిడివరం ఎస్ఐ డి.జ్వాలాసాగర్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

కొండచిలువ హల్‌చల్

● గ్రామస్థుల చేతిలో హతం



గ్రామస్థుల చేతిలో హతమైన కొండచిలువ

నల్లజర్ల, జూలై 24 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరిజిల్లా నల్లజర్ల మండల కేంద్రమైన నల్లజర్లలో భారీ కొండచిలువ బుధవారంరాత్రి హల్‌చల్ చేసింది. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వెనుక ఉన్న మొక్కల్లో నుంచి సుమారు 10అడుగులు ఉండే భారీ కొండచిలువ పులి భాస్కరరావు ఇంటి సమీపంలో రోడ్డు దాటుతుండగా ఆ మార్గంలో బైక్‌పై వస్తున్న భాస్కరరావు గుర్తించాడు. దీంతో స్థానికులను అప్రమత్తం చేసే సమయానికి ప్రక్కనే ఉన్న పొదల్లోకి వెళ్లిపోయింది. అక్కడ నివాసం ఉండే స్థానికులు ప్రాణభయంతో కొండచిలువను ఏలా హతమార్చాలని అనేక ప్రయత్నాలు చేశారు. చివరికి ట్రాక్టర్ సహాయంతో పొదలు ఉన్న ప్రాంతాన్ని దున్ని వేయడంతో కొండచిలువ బయటపడింది. దీంతో స్థానికులు గునపాలు, కర్రలతో హతమార్చారు. భారీ కొండచిలువ మృతి చెందిందని నిర్ధారించుకున్నాక స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. మృతి చెందిన కొండ చిలువను అటవీ ప్రాంతంలో పూడ్చిపెట్టారు.

ఉభయ గోదావరి జిల్లాల వారధికి మరమ్మతులు



దిండి-చించినాడ మధ్య హెచ్చరిక బోర్డుతో మరమ్మతులకు సిద్ధమైన వారధి

● దిండి-చించినాడ మధ్య భారీ వాహనాల రాకపోకలు బంద్

● లైట్‌వెయిట్ వాహనాలకు మాత్రమే అనుమతి

● ఉభయగోదావరి జిల్లాల్లో వాహనాల మళ్లింపు

● కోనసీమ జిల్లా కలెక్టర్ ప్రకటన

● అధికారులతో సమీక్ష



అమలాపురంలో కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం, జూలై 24(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలను కలుపుతూ వశిష్ఠనదిపై దిండి-చించినాడ మధ్య ఉన్న వారధి మరమ్మతుల కారణంగా భారీ వాహనాలను వివిధ మార్గాల ద్వారా మళ్లిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. లైట్‌వెయిట్ వెహికల్స్‌ను మాత్రమే ఈ వారధిపై అనుమతించడానికి నిర్ణయించారు. 216 జాతీయ రహదారి అభివృద్ధిలో భాగంగా దిండి-చించినాడ మధ్య 1995లో నిర్మించిన ఈ వారధి ప్రస్తుతం అత్యవసర మరమ్మతులు చేయాల్సి ఉన్నందున వాటిని చేపట్టేందుకు వీలుగా వారధిపై ప్రయాణించే వాహనాలను వివిధ ప్రాంతాల గుండా మళ్లిస్తూ నిర్ణయం తీసుకున్నట్టు గురువారం జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ప్రకటించారు. అమలాపురంలోని కలెక్టర్ కార్యాలయంలో ఆర్‌అండ్‌బీ, రోడ్డు రవాణాశాఖ అధికారులు, ఆర్టీసీ, జాతీయ రహదారుల శాఖల అధికారులతో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. గురువారం నుంచి వారధిపై భారీ వాహనాల రాకపోకలను మళ్లిస్తున్నట్టు ప్రకటించారు. కేంద్ర ఉపరితల రవాణా మంత్రిత్వశాఖ సూచనలతో ఈ వారధిపై అత్యవసర మరమ్మతులు చేపట్టాల్సిన దృష్ట్యా ఆ పనులు పూర్తయ్యే వరకు భారీ వాహనాలను మళ్లిస్తామని తెలిపారు. లైట్‌వెయిట్ వెహికల్స్ మాత్రం గరిష్ఠంగా గంటకు 30 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించడానికి మాత్రమే అనుమతి ఉందని మిగిలిన అన్ని వాహనాలు ప్రత్యామ్నాయ మార్గాలను సూచించిన దృష్ట్యా ఆవిధంగా మరమ్మతులు పూర్తయ్యే వరకు వెళ్లాల్సిందిగా కలెక్టర్ మహేష్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ సమావేశంలో జిల్లా రవాణాశాఖ అధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు, ఆర్టీసీ ఆర్ఎం రాఘవశ్రీనివాస్, జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ సాయిశ్రీనివాస్, ఏఈ వెంకటరమణతోపాటు అధికారులు పాల్గొన్నారు.

వాహనాలు మళ్లించిన రూట్లు ఇలా..

● కాకినాడ నుంచి నర్సాపురం-భీమవరం వైపు వెళ్లే వాహనాలు రావులపాలెం వంతెన మీదుగా సిద్ధాంతం నుంచి వెళ్లాలి.

● కాకినాడ, రామచంద్రపురం, మండపేట నుంచి వెళ్లే వాహనాలు రావులపాలెం-సిద్ధాంతం మీదుగా పాలకొల్లు, నర్సాపురం, భీమవరం వెళ్లాలి.

● అమలాపురం నుంచి నర్సాపురం, భీమవరం వైపు వెళ్లే వాహనాలు అమలాపురం, కొత్తపేట, రావులపాలెం, సిద్ధాంతం మీదుగా పాలకొల్లు, నర్సాపురం, భీమవరం వెళ్లాలి.

● తాటిపాక, రాజోలు నుంచి నర్సాపురం వైపు వాహనాలు తాటిపాక, పి.గన్నవరం, ఈతకోట, సిద్ధాంతం మీదుగా పాలకొల్లు, నర్సాపురం, భీమవరం చేరుకోవాలి.

● యానాం నుంచి పాలకొల్లువైపు వెళ్లే వాహనాలు ద్రాక్షారామం, రావులపాలెం, సిద్ధాంతం మీదుగా పాలకొల్లు, నర్సాపురం, భీమవరం వెళ్లాలి.

● నర్సాపురం నుంచి రాజోలు వైపు వచ్చే వాహనాలు దిగమర్రు, పాలకొల్లు, సిద్ధాంతం, రావులపాలెం మీదుగా రాజోలు చేరుకోవాలి.

స్మార్ట్ మీటర్ల బిగింపుపై అపోహలు వద్దు

● ట్రాన్స్‌కో సూపరింటెండెంట్ ఇంజనీర్ ప్రసాద్

కాకినాడసిటీ, జూలై 24(ఆంధ్రజ్యోతి): విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపుపై ఎటువంటి అపోహలు అవసరంలేదని, వీటివల్ల వినియోగదారులపై ఎలాంటి అదనపు ఛార్జీల భారం ఉండదని ఏపీఈపీడీసీఎల్ (ట్రాన్స్‌కో) సూపరింటెండెంట్ ఇంజనీర్ జి.ప్రసాద్ వెల్లడించారు. ఈమేరకు స్మార్ట్‌మీటర్ల బిగింపు ప్రక్రియకు సంబంధించిన వివరాలను గురువారం ఓ ప్రకటనలో వివరించారు. వినియోగం, బిల్లు నియంత్రణ వినియోగదారుల చేతుల్లోనే ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారుల సేవలలో పారదర్శకతను మరింత పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్‌డీఎస్ఎస్ పథకంలో భాగంగా అన్నిరాష్ట్రాల్లో స్మార్ట్‌మీటర్ల ఏర్పాటును ప్రారంభించిందన్నారు. ప్రస్తుత మీటర్ల స్థానంలో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు 2021 ఫిబ్రవరిలో ఏపీఈఆర్సీ ఆమోదం తెలిపిందన్నారు. దీని ప్రకారం ప్రభుత్వ, వాణిజ్య కేటగిరీల వినియోగదారులకు వీటిని బిగిస్తున్నామన్నారు. వీటితో పాటు ఎక్కువ విద్యుత్ వినియోగం కలిగిన గృహ వినియోగదారులకు వీటిని అమరుస్తున్నామని తెలిపారు. స్మార్ట్ మీటర్లను అమర్చే ముందు వాటి ప్రత్యేకతలు, ప్రయోజనాలపై విద్యుత్ సిబ్బంది వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు.

ఎలాంటి అదనపు ఛార్జీలు ఉండవు..

స్మార్ట్ మీటర్ల ఏర్పాటు సమయంలో వినియోగదారులు వాటి ఖరీదుగాని, ఛార్జీలు గాని, మూమూళ్లుగాని చెల్లించాల్సి అవసరంలేదని ఎస్ఈ తెలిపారు. విద్యుత్ బిల్లుతోపాటు నెలవారీగా ఎటువంటి ఇన్‌స్టాల్‌మెంట్లు వసూలు చేయరని స్పష్టం చేశారు. స్మార్ట్‌మీటర్ల ఏర్పాటువల్ల వినియోగదారులపై విపరీతమైన భారాలు పడతాయనే ఆందోళన అవసరం లేదన్నారు. స్మార్ట్ మీటర్లు పాతమీటర్ల కంటే ఎక్కువ విద్యుత్ వినియోగాన్ని నమోదు చేయవన్నారు. విద్యుత్ బిల్లులు పెరగవన్నారు.

మరింత పారదర్శకంగా ఏర్పడుతుంది..

పాతమీటర్లతో పోలిస్తే స్మార్ట్ మీటర్ల ద్వారా మరింత పారదర్శకత ఏర్పడుతుందని ఎస్ఈ పేర్కొన్నారు. వినియోగదారులకు ప్రస్తుత విద్యుత్ వినియోగాన్ని పర్యవేక్షించడానికి, వినియోగాన్ని సరిపోల్చడానికి స్మార్ట్‌మీటర్లు సహకరిస్తాయన్నారు. స్మార్ట్ మీటర్ల కన్స్యూమర్ యాప్ ద్వారా వారంలో 7 రోజులు 24 గంటలు కనెక్ట్ అయ్యి ఉంటాయన్నారు. ఫలితంగా వినియోగదారులు తమ వినియోగాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చన్నారు. అధిక వినియోగాన్ని నియంత్రించుకుంటూ విద్యుత్ బిల్లులను తగ్గించుకునేందుకు సహకరిస్తాయని చెప్పారు. పవర్ ట్రిప్ అయిన సమయంలో త్వరితగతిన గుర్తించి తద్వారా విద్యుత్ సరఫరాను వేగంగా పునరుద్ధరించేందుకు వీలు కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగాన్ని మెరుగ్గా ప్లాన్ చేయడంలో వినియోగదారులకు సహాయపడటానికి సంబంధించి వివిధ రకాల స్మార్ట్ వినియోగ అలెర్ట్‌లను ఎప్పటికప్పుడు అందిస్తామన్నారు. స్మార్ట్‌మీటర్ల ఏర్పాటుకు సంబంధించి సందేహాల నివృత్తి కోసం వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్ 1912లో సంప్రదించవచ్చని ఎస్ఈ వెల్లడించారు.

బలవంతంగా వ్యభిచారంలోకి దింపారు

● భారతిని కఠినంగా శిక్షించాలి

● భారతి నుంచి మాకు ప్రాణ హాని ఉంది

● పోలీసులు భారతికి పూర్తిగా సహకారం అందించారు

● కాకినాడజిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన బాధితురాలు



దళిత సంఘాల నాయకులతో జిల్లా కలెక్టర్‌ను కలిసిన బాధితురాలు

కలెక్టరేట్ (కాకినాడ), జూలై 24(ఆంధ్ర జ్యోతి): తనను బలవంతంగా వ్యభిచారంలోకి దింపిన పెద్దాపురానికి చెందిన వ్యభిచార గృహం నిర్వాహకురాలు గొల్లవిల్లి భారతిని కఠినంగా శిక్షించాలని బాధితురాలు డిమాండ్ చేసింది. గురువారం ఆమె కాకినాడజిల్లా కలెక్టర్ షాన్ మోహన్‌ను కలిసి వినతిపత్రం అంద జేశారు. తనతో పాటు తన బిడ్డకి, తన సహాయకురాలికి భారతి నుంచి ప్రాణహాని ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సామర్లకోటకు చెందిన తాను ఏడేళ్ల క్రితం పెద్దాపురంలోని ఓ పెట్రోలు బంకులో పనిచేస్తుండగా భారతి పరిచయమైందన్నారు. తన ఇంట్లో పనిచేస్తే నెలకు రూ.15వేలు ఇస్తానని నమ్మబలికిందని చెప్పింది. తనను 17ఏళ్ల వయసులోనే బలవంతంగా వ్యభిచారంలోకి దింపిందని, ఈ క్రమంలో గర్భవతి అయ్యానంది. అయినప్పటికీ తనతో బలవంతంగా వ్యభిచారం చేయించింద ని, తాను ఒక పాపకు జన్మనిచ్చినట్టు వెల్లడించింది. తాను ప్రసవం సమయంలో తన బిడ్డను వేరుచేసి వేరేచోట పెంచారని, తాను వ్యభిచారం చేయకపోతే బిడ్డను చంపేస్తామని బెదిరించి వ్యభిచారం చేయించారన్నారు. తనతో బ్యాంకు ఖాతా తెరిపించి బ్యాంకుకు చెందిన ఖాళీ చెక్కులపై సంతకాలు తీసుకుని బెదిరించారని పేర్కొన్నారు. వారికి కానిస్టేబుల్, హోంగార్డులు సహకరించారని ఆరోపించారు. పెద్దాపురం ఎస్ఐకి, ప్రత్తిపాడు ఎస్ఐకి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని విమర్శించారు. ఈనేపథ్యంలో ఈ వ్యవహారాన్ని పెద్దాపురం డీఎస్పీకి, కాకినాడ ఎస్పీకి ఫిర్యాదు చేయగా తన బిడ్డను తనకు అప్పగించినట్టు పేర్కొన్నారు. తనకు ప్రాణహాని ఉన్నందున తనతోపాటు తన స్నేహితురాలు సాయికళతో కలిసి ఉంటున్నట్టు చెప్పారు. భారతితోపాటు ఆమెకి సహకరించిన పోలీసులపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. సంఘంలో తాను గౌరవప్రదంగా జీవించడానికి ఉపాధి కల్పించాలని కోరారు. ఆమె వెంట ఆంధ్ర మాలమహానాడు వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధాంతుల కొండబాబు, డీబీఎఫ్ జాతీయ సమన్వ యకర్త తోటి చెంగల్‌రావు, బైభీమ్‌రావ్ భారత పార్టీ పీఏసీ చైర్మన్ ఏనుగుపల్లి కృష్ణ, దళిత నాయకులు ఉల్లం రవి, పిల్లి భూలోకం ఉండి మొత్తం వ్యవహారాన్ని కలెక్టర్‌కు వివరించారు. బాధితురాలికి రక్షణ కల్పిస్తామని, నిందితులను కఠినంగా శిక్షిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

మృతదేహం ఇవ్వడంలో వైద్యుల నిర్లక్ష్యం

● నిరసన వ్యక్తం చేసిన కుమార్తెలు

● అసాధారణ మరణమని వైద్యుల సమాచారం

● అనుమానాస్పద మృతిగా కేసు

● పోస్టుమార్టం తర్వాత మృతదేహం అప్పగింత



రంపచోడవరం ఏరియా ఆసుపత్రి వద్ద ఆందోళన చేస్తున్న మృతుని కుమార్తెలు



మృతుడు రాంబాబు

రంపచోడవరం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): తమ తండ్రి మృతదేహాన్ని అప్పగించడంలో రంపచోడవరం ఏరియా ఆసుపత్రి వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని మృతుడి కుమార్తెలు శాంతి, దుర్గభవాని, బాపనమ్మ గురువారం ఆందోళన చేశారు. కాగా మృతుడి మరణం అసాధారణంగా ఉందని వైద్యుల సమాచారంతో మృతుడి పోలీసులు అనుమానాస్పద మృతిగా దర్యాప్తుచేపట్టారు. ఈ ఘటన పూర్వాపరాలు ఇలాఉన్నాయి. వై.రామవరం మండలం ఎర్రరెడ్డి పాలేనికి చెందిన సుండం రాంబాబు(49) ఈనెల 19న రంపచోడవరం మండలం ఐ.పోలవరంలో ఉంటున్న తన కుమార్తె కారంశాంతి ఇంటికి వచ్చారు. బుధవారం రాత్రి రాంబాబుమంచంపైన అకస్మాతుగా స్పృహతప్పి పడిపోవడంతో ఆటో రిక్షాలో అతన్ని రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. రాంబాబును పరీక్షించిన వైద్యులు అప్పటికే అతను చనిపోయాడని తేల్చిచెప్పారు .కాగా మృతదేహాన్ని బంధువులకు తిరిగి అప్పగించకుండా అతడి మరణం అసాధారణంగా అనిపిస్తోందని రంపచోడవరం పోలీసులకు ఆసుపత్రి వైద్యులు సమాచారం అందించారు. దీంతో గురువారం మధ్యాహ్నం మృతుడి కుమార్తెలు శాంతి, దుర్గభవాని, బాపనమ్మ ఆసుపత్రి వైద్యులతీరుపై ఆసుపత్రి ఎదుటే ఆందోళనకు దిగారు. ఈ అంశం సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో హుటాహుటిన పోలీసులు మృతుడికి శవపంచనామా నిర్వహించి వైద్యులకు నివేదిక ఇవ్వడంతో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. వైద్యుల నుంచి వచ్చిన మృతుడి అసాధారణ మరణ సమాచార అనంతరం పోలీసులు మృతుడి కుమార్తె నుంచి ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేశారు. ఫిర్యాదు సారాంశం ప్రకారం మృతు డు ఫిట్స్ సమస్యతో బాధపడుతున్నాడని, ఆ కారణంగానే స్పృహతప్పి మరణించినట్టు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. అయినప్పటికీ దర్యాప్తులో భాగంగా శవపంచనామా అన ంతరం పోస్టుమార్టం నిర్వహించారు. దీనిపై రంపచోడవరం సబ్ ఇన్‌స్పెక్టర్ వి.వెంకట్రావు తదుపరి దర్యాప్తు సాగిస్తున్నారు. తమ తండ్రి మరణం అసాధారణం కాకపోయినప్పటికీ పోస్టుమార్టం లేకుండా ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ వైద్యుల తీరును ప్రశ్నించిన కారణంగానే తమను ఇబ్బంది పెట్టే ఉద్దేశంతోనే తమ తండ్రి మృతదేహాన్ని పోస్టుమార్టం వరకు తెచ్చారని మృతుడి కుమార్తెలు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రి వైద్యులు మాత్రం ఈ విషయంలో తామేమి నిర్లక్ష్యం వహించలేదని మృతుడిని ఆసుపత్రికి తీసుకువచ్చే సరికే మ రణించాడని మరణం అసాధారణం అనిపించి పోలీసులకు సమాచారం ఇచ్చామని అనంత రం పోలీసులు శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం జరిపించారని ఇందులో ఎక్కడా తమ జాప్యం లేదని పేర్కొన్నారు.

ఎవరు వీళ్లు?
అయ్యో ఏం బాధొచ్చిందో?

● సమాచారం ఇవ్వాలని పోలీసుల విన్నపం



జీజీహెచ్ మార్చురీలో ఉన్న మృతదేహాలు

ఈ ఫొటోలో కనిపిస్తున్న మృతదేహాలను వన్‌టౌన్ పోలీసులు గురువారం మధ్యాహ్నం స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం గోదావరి నీటి ప్రవాహం ఎక్కువగా ఉంది. మార్కండేయ ఘాట్ సమీపంలో ఉన్న ఆహార ఫ్లోటింగ్ రెస్టారెంట్ వద్ద వరదనీరు వెనక్కు మళ్లుతోంది. ఆ నీటిలో ఒక పురుషుడు, ఒక మహిళ మృతదేహాలు తేలుతుండడాన్ని స్థానికులు గుర్తించి వన్‌టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. వారి గుర్తింపునకు ఎలాంటి ఆధారాలూ లభించలేదని సీఐ మురళీకృష్ణ తెలిపారు. సమాచారం తెలిసిన వారు 9440796574 నెంబరుకు సమాచారం15 అందించాలని ఆయన కోరారు. మృతదేహాలను జీజీహెచ్ మార్చురీలో భద్రపరిచామన్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. కాగా మృతదేహాలను పరిశీలిస్తే ప్రాణాలు కోల్పోయి ఒక రోజు మాత్రమే అవుతున్నట్టుగా ఉంది. వయసు సారూప్యతను బట్టి భార్యాభర్తలనే అనుమానం కలుగుతోంది. జీవితంలో వేదనతో వీరు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారా లేక వేరే కారణం ఉందో పోలీసుల దర్యాప్తుల్లో తెలియాల్సి ఉంది.

-రాజమహేంద్రవరం(ఆంధ్రజ్యోతి)

వ్యభిచార గృహంపై దాడి

● ముగ్గురు విటులు, నిర్వాహకురాలి అరెస్ట్

పెద్దాపురం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పెద్దాపురం సుధా కాలనీలో గుట్టుగా నిర్వహిస్తున్న వ్యభిచార గృహంపై డీఎస్పీ డి.శ్రీహరిరాజు పర్యవేక్షణలో సీఐ విజయ్‌శంకర్ ఆధ్వర్యంలో పోలీసులు గురువారం రాత్రి దాడి చేశారు. ముగ్గురు విటులు, వ్యభిచార గృహ నిర్వాహకురాలితో పాటు ఆమె సహాయకుడిని అరెస్టు చేశారు. నిందితులపై కేసు నమోదుచేసి కోర్టులో హాజరుపరిచినట్టు ఎస్ఐ మౌనిక తెలిపారు. ఈ దాడుల్లో ఒక మహిళను కాపాడి రెస్క్యూ హోమ్‌కు తరలించినట్టు చెప్పారు.

ఇద్దరు హిజ్రాలపై బైండోవర్

తాళ్లరేవు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాల మేరకు తాళ్లరేవు మండలంలోని సుంకరపాలెం బైపాస్ రోడ్డు నుంచి లచ్చిపాలెం ఆంజనేయస్వామి, పెట్రోలు బంకు వరకు ఉన్న హిజ్రాల స్థావరాలపై గురువారం కోరింగ ఎస్ఐ సత్యనారాయణ బృందం దాడి చేసింది. ఇద్దరు హిజ్రాలను అదుపులోకి తీసుకున్నారు. వారిని తాళ్లరేవు తహసీల్దారు కోర్టులో హాజరుపరిచి బైండోవర్ కేసు నమోదు చేశారు.

మృతదేహం డోర్ డెలివరీ కేసు మళ్లీ విచారణ తీర్పును నిలిపివేయండి

● హైకోర్టులో అనంతబాబు పిటిషన్

● క్వాష్ పిటిషన్ కూడా దాఖలు

రాజమహేంద్రవరం, జూలై24(ఆంధ్రజ్యోతి): దళిత డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్యకేసులో మ ళ్లీ పూర్తిస్థాయి విచారణ చేయాలని రాజమండ్రి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఇచ్చిన తీర్పును నిలిపివేయాలని కోరుతూ ఈ కేసులో ప్రధాన నిందితుడు వైసీపీ ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయభాస్కరరావు అలి యాస్ అనంతబాబు గురువారం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మొత్తం ఈకేసును ఎత్తివేయాలని కోరుతూ క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఆతీర్పు వచ్చేవరకూ రాజమండ్రి కోర్టు ఇచ్చిన తీర్పును నిలిపివేయాలని అందులో కోరారు. ఇది బహుశా శుక్రవారం లిస్ట్‌లో రావచ్చు. మరోప్రక్క ప్రముఖన్యాయవాది, హక్కుల ఉద్య మనేత ముప్పాళ్ల సుబ్బారావు ఈకేసు విషయం లో సిట్ అధికార్లకు, బాధితుల తరఫున పలు సూచనలు చేశారు.

అమలాపురం

పాత నిందితుడు బైండోవర్

అమలాపురం రూరల్, జూలై 24(ఆంధ్రజ్యోతి): నకిలీ మద్యం కేసులో పట్టుబడిన చిందాడగరువు గ్రామానికి చెందిన పిల్లా శ్రీనివాసరావును గురువారం తహశీల్దార్ పలివెల అశోక్‌ప్రసాద్ ఎదుట ఎక్సైజ్ అధికారులు బైండోవర్ చేశారు. శ్రీనివాసరావుకు రూ.లక్ష ష్యూరిటీ విధించినట్టు ఎక్సైజ్ సీఐ వీటీవీవీ సత్యనారాయణ తెలిపారు.

ప్లాస్టిక్‌ను వినియోగించరాదు

అమలాపురంటౌన్, జూలై24(ఆంధ్రజ్యోతి):నిషేధిత సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వస్తువులను వినియోగించరాదని మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్‌కుమార్ సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలోని ఫంక్షన్‌హాల్స్, కల్యాణ మండపాల యజమానులు, టిఫిన్ సెంటర్ నిర్వాహకులు, పండ్ల వ్యాపారులతో సమావేశం నిర్వహించారు.

ఎంపీడీవో కార్యాలయం చెంతనే మురుగు


ఎంపీడీవో కార్యాలయం ఎదుట మురుగుకూపం

దర్శనమిస్తున్న జంతువుల వ్యర్థాలు

ఐ.పోలవరం, జూలై 24(ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ అధికారులు గ్రామాల్లో చెత్త సేకరణ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ఉదయాన్నే గ్రామాలకు చేరుకుంటున్నారు. అయితే వారిని పర్యవేక్షించే ఎంపీడీవో కార్యాలయం చెంతనే మురుగుకూపం తాండవిస్తున్నా సంబంధిత అధికారులకు మాత్రం కన్పించడం లేదు. ఎంపీడీవో కార్యాలయం ఎదుట మురుగుకూపం దోమలకు, ఈగలకు నిలయంగా మారింది. దీనికి తోడు అదే ప్రాంతంలో కుళ్లిన ఎలుక మృత దేహాలు ఉండటంతో దుర్వాసన వస్తోందని ఉద్యోగులు, ప్రజలు వాపోతున్నారు. ఎంపీడీవో కార్యాలయానికి ప్రతి రోజు పనుల నిమిత్తం ఉద్యోగులు, ప్రజలు వస్తుంటారు. కొన్ని రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు కార్యాలయం ఎదుట నీరు నిలిచిపోయి మురుగుకూపంలా తయారైంది. ఎంపీడీవో కార్యాలయం పరిస్థితి ఇలా ఉందంటే గ్రామాల్లో కార్యాలయాల పరిస్థితి ఇంకెలా ఉంటోందోనని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. దీనికి దగ్గరలో కుట్టుమిషన్ శిక్షణా కేంద్రం ఉంది. ప్రతి రోజూ పలువురు మహిళలు శిక్షణ కోసం ఇక్కడకు వస్తున్నారు. ఎంపీడీవో కార్యాలయం చెంతన మురుగుకూపం తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

గుర్రపు డెక్క తొలగింపు

- ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన



పి.గన్నవరం, జూలై 24(ఆంధ్రజ్యోతి): ప్రధాన పంటకాల్వల్లో గుర్రపుడెక్కను తొలగిస్తున్నారు. ఈనెల22న ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన ఇలాగైతే సాగునీరు పారేదెలా? కథనానికి స్పందించిన అధికారులు పంటకాల్వల్లో గుర్రపుడెక్క, చెత్తను తొలగించే ప్రక్రియను ప్రారంభించారు. పి.గన్నవరం ప్రధాన పంటకాల్వకు సంబంధించి లంకలగన్నవరం వద్ద కూలీలు గుర్రపుడెక్కను, తాటిపాక సెక్షన్ పరిధిలోని పొదలాడ వరకు ప్రధాన పంటకాల్వలో గుర్రపుడెక్కను తొలగిస్తున్నారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా గుర్రపుడెక్కను తొలగించాలని రైతులు కోరుతున్నారు.

గ్రామదేవతలకు విశేష అలంకరణలు





ముమ్మిడివరం గ్రామదేవత శ్రీలంకతల్లెమ్మ, కాట్రేనికోన మావుళ్ళమ్మతల్లి, అల్లవరం: బెండమూర్లంకలో ముత్యాలమ్మ, మలికిపురం: మోరి మహాలక్ష్మమ్మ

- శాకంబరిగా అమ్మవార్ల దర్శనం
- సారె, చీర, కుంకుమ సమర్పణ

ముమ్మిడివరం, జూలై 24(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం గ్రామదేవత శ్రీలంకతల్లెమ్మ అమ్మవారికి ఆషాఢమాసం సందర్భంగా గ్రామ ప్రజలు ఆషాఢం సారె సమర్పించి ముడుపులు చెల్లించుకున్నారు. గ్రామం పాడి పంటలు, సిరి సంపదలతో తులతూగాలని, సుభిక్షంగా ఉండాలని, మహిళలంతా సుమంగళిగా, పసుపు కుంకుమలతో సౌభాగ్యవంతులుగా ఉండాలని ఆకాంక్షిస్తూ పసుపు కుంకుమ, చలిమిడి, వడపప్పు, పానకాలు, పట్టువస్త్రాలు, పలు రకాల స్వీట్లు, పండ్లతో అమ్మవారికి సారె సమర్పించారు. మేళతాళాలు, భాజాభజంత్రీలు, బాణసంచా కాల్పులతో ఊరేగింపుగా సారెను తీసుకువచ్చి మొక్కులు తీర్చుకున్నారు. నగర పంచాయతీ పరిధిలోని చింతలమెరక, టెలిఫోన్ ఎక్సైజ్ వీధికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి సారె, చీర సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా అమ్మవారిని పలు రకాల పుష్పాలతో విశేషంగా అలంకరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

మావుళ్ళమ్మకు పూజలు

కాట్రేనికోన, జూలై 24(ఆంధ్రజ్యోతి): కాట్రేనికోన మావుళ్ళమ్మ ఆషాఢ అమావాస్య సందర్భంగా శాకంబరి రూపంలో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు. గురువారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకుడు ఆణివిళ్ళ ఫణికాంత్‌శాస్త్రి ఆధ్వర్యంలో వివిధ ఫల రసాలతో అభిషేక పూజలు, సహస్ర కుంకుమార్చన నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పులిహోర, వివిధ రకాల పిండివంటలు, పానకాలు అమ్మవారికి సమర్పించారు. అనంతరం ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆణివిళ్ళ సాయిబాబా, రామకృష్ణపరమహంస, గ్రంధి రామప్రసాద్, సంసాని వరప్రసాద్, సంసాని పాండురంగారావు, గ్రంధి నానాజీ, గ్రంధి సత్తిబాబు, సుంకర పవిత్ర, గ్రంధి శ్రీను, సుంకర బుజ్జి, రెడ్డి శ్రీను, చెరుకు బాపిరాజు, తాతపూడి గోపి, చెరుకు నాగిని, లంకే దేవి, ఆణివిళ్ళ వాసు, వినీల్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీరావులమ్మకు సారె

అయినవిల్లి, జూలై 24(ఆంధ్రజ్యోతి): అయినవిల్లి గ్రామదేవత శ్రీరావులమ్మ అమ్మవారికి శ్రీ విఘ్నేశ్వరస్వామివారి దేవస్థానం తరఫున గురువారం సారె సమర్పించారు. తొలుత మేళతాళాలతో భాజాభజంత్రీల మధ్య భక్తులు శోభాయాత్రగా బయలుదేరి అమ్మవారికి ఆలయానికి చేరుకున్నారు. ఆలయ సహాయ కమిషనర్ అల్లు వెంకటదుర్గాభవానీ చేతులమీదుగా అమ్మవారికి సారె సమర్పించారు. ఆలయ అర్చకులు, సిబ్బంది, గ్రామస్తులు, ముత్తయిదువులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

అమ్మవార్లకు సారె

మలికిపురం, జూలై 24(ఆంధ్రజ్యోతి): మోరి మహాలక్ష్మమ్మ, కనకమహాలక్ష్మమ్మవార్లకు మోరి గ్రామ ఆడపడుచులు ఆషాఢ మాసం ముగింపు సందర్భంగా గురువారం చీర, సారె సమర్పించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారి వద్ద లలితా పారాయణం చేశారు.

శాకంబరి అలంకరణలో రావులమ్మ

అంబాజీపేట, జూలై24(ఆంధ్రజ్యోతి): గంగలకుర్రు గ్రామదేవత శ్రీరావులమ్మ అమ్మవార్ని ఆషాఢ మాసం సందర్భంగా గురువారం శాకంబరిగా అలకరించారు. అమ్మవార్కి పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన భమిడిపాటి వెంకటేశ్వర్లు వెంకన్న సమకూర్చిన రూ.15వేలు విలువైన 130కిలోల కూరగాయలతో అమ్మవార్ని అలంకరించారు. మహిళలు, గ్రామస్తుల ఆధ్వర్యంలో వివిధ రకాల స్వీట్లు, పండ్లతో అమ్మవార్కి సారె సమర్పించారు. అమ్మవార్ని భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. గ్రామమంతా ఆడపడుచులతో కళకళలాడింది.

ముత్యాలమ్మకు సారె

అల్లవరం, జూలై24(ఆంధ్రజ్యోతి): బెండమూర్లంక గ్రామదేవత ముత్యాలమ్మవారికి మహిళలు భక్తిప్రపత్తులతో ఆషాఢమాసం సందర్భంగా సారెను గురువారం సమర్పించారు. బెండమూర్లంక యాళ్లవారివీధి రామాలయం వద్ద నుంచి సన్నాయిమేళ వాయిద్యాలతో మహిళలంతా సారెలతో ఊరేగింపుగా బయలుదేరివెళ్లి ముత్యాలమ్మవారికి సారె సమర్పించారు. మహిళలు గ్రామదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించి ఆలయంలో పూజలు చేసి హారతులిచ్చారు.

శాకంబరిగా శ్రీమహాలక్ష్మి అమ్మవారు

పి.గన్నవరం, జూలై 24(ఆంధ్రజ్యోతి): లంకలగన్నవరం గ్రామదేవత శ్రీమహాలక్ష్మి అమ్మవారు గురువారం శాకంబరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ రకాల కూరగాయలతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఉదయం ప్రత్యేక పూజలు అనంతరం అమ్మవారికి గ్రామంలోని ఆడపడుచులు, గ్రామస్తులు అమ్మవారికి ఆషాఢ మాసం చివరిరోజు వివిధ రకాల స్వీట్లతో సారెను సమర్పించారు.




పి.గన్నవరం: లంకలగన్నవరం శ్రీమహాలక్ష్మి, అయినవిల్లిలో రావులమ్మకు సారె సమర్పిస్తున్న భక్తులు, అంబాజీపేట: గంగలకుర్రు గ్రామదేవత రావులమ్మ

అపర భగీరథుడు కాటన్


అమలాపురంలో కాటన్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అమలాపురం డివిజన్ నీటిసంఘ అధ్యక్షుడు భీముడు తదితరులు

అమలాపురం రూరల్, జూలై 24(ఆంధ్రజ్యోతి): గోదావరి జలాలను పంట పొలాలకు తరలించి డెల్టా ప్రాంత ప్రజల గుండెల్లో అపర భగీరథుడిగా సర్ ఆర్థర్ కాటన్ చిరస్థాయిగా నిలిచిపోయారని అమలాపురం డివిజన్ నీటిసంఘం అధ్యక్షుడు రాజులపూడి వెంకటేశ్వరరావు (భీముడు) పేర్కొన్నారు. కాటన్ వర్ధంతిని పురస్కరించుకుని అమలాపురం సబ్‌డివిజన్ ఇరిగేషన్ కార్యాలయం వద్దనున్న కాటన్ విగ్రహానికి గురువారం ఆయన పూలమాలలువేసి నివాళులర్పించారు. పంట కాల్వల ఆక్రమణలు తొలగించి కాల్వనీటిని పరిశుభ్రంగా ఉంచిన నాడే కాటన్ మహాశయునికి నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. ఇరిగేషన్ డీఈ కె.రామజనార్ధనరావు, జలవనరులశాఖ అధికారులు సిబ్బంది, నీటిసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పలు మండలాల్లో కాటన్ వర్ధంతి

అంబాజీపేట, (ఆంధ్రజ్యోతి): అపర భగీరధుడు కాటన్ మహనీయుడని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. కాటన్ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉభయగోదావరి జిల్లాలను సస్యశ్యామలం చేసి ధాన్యాగారంగా తీర్చిదిద్దిన కాటన్ భావితరాలకు ఆదర్శప్రాయుడని కొనియాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో ఎవీఎల్ నరసింహం, డిప్యూటీ ఎంపీడీవో కె.శ్రీనివాస్, ఎంపీటీసీ ముత్తాబత్తుల ప్రశాంత్, వాసంశెట్టి పెదబాబు, పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఐ.పోలవరం, (ఆంధ్రజ్యోతి): సర్ ఆర్థర్ కాటన్ వర్ధంతి సందర్భంగా మురమళ్ల ఇరిగేషన్ కార్యాలయం వద్ద కాటన్ విగ్రహానికి ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నాగిడి నాగేశ్వరరావు, గుత్తుల సాయి, కాకర్లపూడి రాజేష్, పొద్దోకు బాలు, గొలకోటి దొరబాబు, ఏలూరి మూర్తి పాల్గొన్నారు.

పి.గన్నవరం, (ఆంధ్రజ్యోతి): స్థానిక అక్విడెక్టు వద్ద కాటన్ విగ్రహానికి ఇరిగేషన్ అధికారులు, నాయకులు నివాళులర్పించారు. పి.గన్నవరం సాగునీటి డిస్ట్రిబ్యూటరీ వైస్‌చైర్మన్ చొల్లంగి సత్యనారాయణమూర్తి కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ సబ్‌డివిజన్ కార్యాలయం హెడ్‌గుమస్తా రమణ, ఏసీ అసిస్టెంట్ జె.శ్రీనివాస్, ఇరిగేషన్ క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు. పి.గన్నవరం ప్రభుత్వ కార్యాలయాల ఎదుట కాటన్ విగ్రహాలను మాత్రం అధికారులు పట్టించుకోకపోవడంతో విమర్శలు వెల్లువెత్తున్నాయి.

యానాం, (ఆంధ్రజ్యోతి): యానాం సమాచారశాఖ ఆధ్వర్యంలో అపరభగీరథుడు సర్ ఆర్థర్ కాటన్ వర్ధంతి నిర్వహించారు. స్థానిక ఫెర్రీరోడ్డులోని కాటన్ విగ్రహానికి పరిపాలనాధికారి మునిస్వామి, సీఐ అడలరసన్, ఎస్ఐశేరు నూకరాజు పూలమాలలువేసి నివాళులర్పించారు.

అంతర్వేది, (ఆంధ్రజ్యోతి): సఖినేటిపల్లి లాకుల వద్ద సర్‌ఆర్థర్ కాటన్ వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. సఖినేటిపల్లి నీటి సంఘం అధ్యక్షుడు నామన నాగభూషణం ఆధ్వర్యంలో కాటన్ వర్ధంతి నిర్వహించారు. సఖినేటిపల్లిలంక రేవులో కాటన్ విగ్రహానికి పూలమాలలువేసి పలువురు నివాళులర్పించారు.

అభివృద్ధి పనులకు నిధులను విడుదల చేయండి


ఓన్‌జీసీ ఈడీ, హెచ్‌ఆర్ విభాగం అధికారులను కలిసిన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

పి.గన్నవరం, జూలై24(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కోరారు. గురువారం రాజమహేంద్రవరంలో ఓఎన్‌జీసీ ఈడీ అబిత్‌నా రాయన్, హెచ్‌ఆర్ రామారావులను ఎమ్మెల్యే కలిసి నిధులు విడుదల చేయాలని కోరారు. నియోజకవర్గంలో డొక్కా సీతమ్మ అక్విడెక్టుపై వీధిదీపాల ఏర్పాటుకు రూ.12.16లక్షలు, అంబాజీపేట మండలం చిరతపూడిలో మండల ప్రజా పరిషత్ స్కూల్‌లో మౌలిక సదుపాయాలకు నిధులు, బెల్లంపూడి స్కూల్ నూతన భవనం ఏర్పాటుకు రూ.30లక్షలు, రెండు వాటర్ ట్యాంక్‌ల ఏర్పాటుకు రూ.30లక్షలు నిధులు విడుదల చేయాలని ఈడీని కోరారు. ఓఎన్‌జీసీకి సంబంధించి గ్యాస్ ఆధారిత పరిశ్రమలు, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రాజెక్టుల ద్వారా స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. సమస్యల పరిష్కారానికి ఈడీ, హెచ్‌ఆర్ విభాగం అధికారులు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే గిడ్డి తెలిపారు.

నేటి నుంచి శ్రావణ మాసం ప్రారంభం

అంతర్వేది, జూలై 24(ఆంధ్రజ్యోతి): అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉపాలయంలో వేంచేసి ఉన్న శ్రీరాజ్యలక్ష్మితాయారు సన్నిధి వద్ద శ్రావణమాసం పురస్కరించుకుని ఐదు శుక్రవారాలు వరలక్ష్మి కుంకుమ పూజలు జరుగుతాయని ఆలయ సహాయ కమిషనర్ వరప్రసాద్ తెలిపారు. జూలై 25 నుంచి ఆగస్టు 1, 8, 15, 22 తేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి ముత్తయిదువులతో ఉచిత సామూహిక వరలక్ష్మి కుంకుమ పూజలు జరుగుతాయని తెలిపారు. కుంకుమ పూజల్లో పాల్గొనే మహిళా భక్తులకు అమ్మవారి రూపు, పూజాసామగ్రి, ప్రసాదాలను ఆలయం వద్ద ఉచితంగా ఇస్తామని ఏసీ ప్రసాద్ తెలిపారు.

యశ్వితకు ఐఐటీలో సీటు



అంతర్వేది, జూలై 24(ఆంధ్రజ్యోతి): మోరిపోడు గ్రామానికి చెందిన చెల్లుబోయిన యశ్విత హైదరాబాద్ ఐఐటీలో సీటు సాధించింది. జేఈఈ అడ్వాన్స్ పరీక్షల్లో ర్యాంకు సాధించిన యశ్విత ఓబీసీ కేటగిరిలో బీటెక్ మెటీరియల్ సైన్స్ అండ్ మెటలార్జికల్ ఇంజనీరింగ్‌లో చేరనుంది. యశ్విత తండ్రి శ్రీనివాసరావు వ్యవసాయం చేస్తుండగా తల్లి అంగన్‌వాడీ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. యశ్వితను మోరి హైస్కూలు హెచ్‌ఎం శ్రీధర్‌కృష్ణ, సర్పంచ్ ముప్పర్తి అలివేలు గంగాత్రివేణి, పసలపూడి లక్ష్మీపద్మమంగతాయారు, పలువురు నాయకులు అభినందించారు.

నిలకడగా వరద ప్రవాహం

యానాం, జూలై 24(ఆంధ్రజ్యోతి): ఎగువన కురుస్తున్న వర్షాల ప్రభావంతో గోదావరికి వరద నీరు పోటెత్తడంతో యానాం జీఎంసీ బాలయోగి వారధి వద్ద వరద ప్రవాహం నిలకడగా సాగుతోంది. ధవళేశ్వరం నుంచి వరద నీరు సముద్రంలోకి వదలడంతో యానాం గౌతమి గోదావరి మీదుగా సముద్రంలోకి చేరుతుంది. రాజీవ్‌గాంధీ బీచ్‌లోని పలు పర్యాటక కట్టడాలు, పర్యాటక కేంద్రాలు ముంపునకు గురయ్యాయి. పరిపాలనాధికారి మునిస్వామి వరదపై అధికారులతో సమావేశం నిర్వహించి ముంపు ప్రాంతాలను పరిశీలించారు.

సహాయ కార్మిక అధికారిణిగా సుధామాధవి



అమలాపురం టౌన్, జూలై 24(ఆంధ్రజ్యోతి): అమలాపురం సహాయ కార్మిక అధికారిణిగా ఎ.సుధామాధవి బాధ్యతలు చేపట్టారు. అదే కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ పదోన్నతిపై మాధవి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించారు. కార్మికశాఖ అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్న టి.నాగలక్ష్మి ఇప్పటివరకు ఏఎల్వోగా అదనపు బాధ్యతలు నిర్వహించారు.ఈసందర్భంగా సుధామాధవి మాట్లాడుతూ చట్టాలపై కార్మికులకు అవగాహన కల్పించడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా కృషి చేస్తానన్నారు. కార్మికులకు సమస్యలుంటే 9492555058కు ఫోన్‌చేసి స్వయంగా సంప్రదించవచ్చన్నారు.

ఆదాయపన్ను చెల్లించడం బాధ్యతగా గుర్తించాలి

అమలాపురం టౌన్, జూలై 24(ఆంధ్రజ్యోతి): సంపాదన ఉన్న ప్రతీ ఒక్కరూ ఆదాయపు పన్ను చెల్లించడం బాధ్యతగా గుర్తించాలని ఇన్‌కమ్‌ట్యాక్సు అధికారి జనుపల్లి ఓంకృష్ణ పేర్కొన్నారు. ఆదాయపు పన్ను దినోత్సవాన్ని గురువారం అమలాపురం విద్యానిధి విద్యా సంస్థల ప్రాంగణంలో నిర్వహించారు. ఇన్‌కమ్‌ట్యాక్సు అధికారులు ఓం కృష్ణతో పాటు పలువురు హాజరయ్యారు.విద్యార్థులకు ఆదాయపు చెల్లింపు తదితర అంశాలపై అవగాహన కల్పించిన అనంతరం క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు ఇన్‌కమ్‌ట్యాక్సు అధికారులతో కలిసి విద్యానిధి విద్యా సంస్థల అధినేత ఏటీనాయుడు, కరస్పాండెంట్ ఎ.శ్యామలామహాలక్ష్మి, ప్రిన్సిపాల్ టి.నాగమాధవి తదితరులు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు.

అన్యమత ప్రార్థనల్లో పాల్గొన్న ముగ్గురు సిబ్బంది తొలగింపు

అమలాపురం టౌన్, జూలై 24(ఆంధ్రజ్యోతి): అమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామివారి దేవస్థానంలో పనిచేస్తోన్న ముగ్గురు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది అన్యమత ప్రార్థనల్లో పాల్గొనడంతో అందిన ఫిర్యాదుల మేరకు దేవస్థానం ఈవో యర్రా వెంకటేశ్వరరావు గురువారం వారిని విధుల నుంచి తొలగించారు. దేవస్థానంలో పనిచేస్తోన్న స్వీపర్లు కె.అనూషాదేవి, ఆర్.సుబ్బలక్ష్మి, స్కావెంజర్ కె.నాగేంద్రబాబు ఇటీవల దూరప్రాంతంలోని ప్రార్థనా మందిరానికి వెళ్లి ప్రార్థనల్లో పాల్గొన్న ఫొటోలు, వీడియోలను వాట్సాప్ స్టేటస్‌గా పెట్టుకున్నారు. ఫొటోలు, వీడియోలు బయటకు రావడంతో వాటి ఆధారంగా పలువురు దేవదాయశాఖ ఉన్నతాధికారులకు, ఈవోకు ఫిర్యాదు చేశారు. విచారణ అనంతరం వారు ప్రార్థనలకు హాజరవుతామని చెప్పడంతో విధుల నుంచి తొలగించినట్టు వేంకటేశ్వరరావు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మామిడికుదురు, జూలై 24(ఆంధ్రజ్యోతి): 11కేవీ విద్యుత్ లైన్ల మరమ్మతులు కోసం శుక్రవారం ఉదయం 8నుంచి 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాంబాబు తెలిపారు. నగరం, తాటిపాక, మొగలికుదురు, మామిడికుదురు, పాశర్లపూడిలంక గ్రామాలకు సరఫరా ఉండదన్నారు.

ప్రత్యేకావసరాల పిల్లలకు సమగ్రబోధన చేయాలి

మామిడికుదురు, జూలై 24(ఆంధ్రజ్యోతి): ప్రత్యేక అవసరాల పిల్లలకు సమగ్రంగా బోధన చేయాలని సమగ్రశిక్ష ఏపీసీ మమ్మీ సూచించారు. నగరం గ్రామంలోని భవిత కేంద్రాన్ని గురువారం ఆమె సందర్శించి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలోని పిల్లలతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. సమగ్రశిక్ష సీఎంవో సుబ్రహ్మణ్యం, ఎంఈవోలు వెంకన్నబాబు, సుశీల, బిందు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

ముమ్మిడివరం, జూలై 24(ఆంధ్రజ్యోతి): ఉద్యోగులు అందించిన సేవలే వారికి సమాజంలో ప్రత్యేక గుర్తింపునిస్తాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. కొమానపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేసి వేరే పాఠశాలకు బదిలీపై వెళ్లిన దాట్ల రాజశేఖరవర్మ, పాము సత్యనారాయణ, గుత్తుల లక్ష్మిమాణిక్యంలను పాఠశాల విద్యాకమిటీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు సత్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ మారెళ్ల సూరిబాబు, మారెళ్ల శ్రీనివాసరావు, ఎస్.రాంబాబు, ఎస్ఎన్ మునీశ్వరరావు, కేవస్వీ త్రిమూర్తులు, ఆర్.నాగార్జునరావు, పెమ్మాడి శ్రీనివాసరావు, సాధనాల శ్రీనివాసరావు, పి.వికాషిణి, కె.సూర్యనారాయణమ్మ, కె.నాగలక్ష్మి, పీటీవీవీ వర్మ, ఎస్.శ్రీనివాసరావుపాల్గొన్నారు.

అంబాజీపేట,(ఆంధ్రజ్యోతి): అంబాజీపేట పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసిన వివిధ పాఠశాలలకు బదిలీ అయిన 12మందిని పాఠశాలలో సత్కరించారు. హెచ్‌ఎం సాయిరామ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి

అంబాజీపేట, జూలై 24(ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ వాడకం వినియోగం తగ్గించాలని డిప్యూటీ ఎంపీడీవో కంచి శ్రీనివాస్ అన్నారు. గంగలకుర్రు సమీకృత వసతి గృహంలో విద్యార్థులకు తడి, పొడి చెత్తపై సర్పంచ్ కాం డ్రేగుల శ్రీనివాస్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామంలో చెత్తను సంపద కేంద్రాలకు తరలించేవిధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పంచాయతీ కార్యదర్శి ఎన్.సత్యవేణి, సిబ్బంది ఎం.బాబి, సత్యనారాయణ పాల్గొన్నారు.

గుర్రం జాషువా వర్ధంతి

అమలాపురం రూరల్, జూలై 24(ఆంధ్రజ్యోతి): తన కవిత్వ ప్రతిభతో తెలుగు సాహితీ రంగంలో మానవతా వాదిగా పేరొందిన మహాకవిగా గుర్రం జాషువా చరిత్రలో చిర స్థాయిగా నిలుస్తారన్నారని ప్రముఖ సాహితీవేత్త నల్లా నరసింహమూర్తి పేర్కొన్నారు. గురువారం ఈదరపల్లిలోని శ్రీరవితేజ డిగ్రీ కళాశాలలో శ్రీశ్రీకళావేదిక జిల్లాశాఖ, కోనసీమ రచయితల సంఘం ఆధ్వర్యంలో నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా వర్ధంతి సభ నిర్వహించారు. కోనసీమ రచయిత సంఘం అధ్యక్షుడు బీవీవీ సత్యనారాయణ సభకు అధ్యక్షత వహించి మాట్లాడారు. జాషువా ఖండ కావ్యానికి అఖండ ఖ్యాతిని చేకూర్చిందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.దొరబాబు, కె.ప్రసాద్, ఎస్.రమేష్, కె.భాగ్య, జి.సౌమ్య, పి.ప్రియభారతి, కె.సూర్యకుమారి, డి.గీత, ఎం.ప్రతీక, తేజస్విని, బ్రాహ్మిణి పాల్గొన్నారు.

రాజోలు, (ఆంధ్రజ్యోతి): రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కవి గుర్రం జాషువా 54వ వర్ధంతిని గురువారం ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సాయిబాబు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. జాషువా చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ సాయిబాబు మాట్లాడుతూ మూడాచారాలపై కవిత్వంతో తిరుగుబాటు చేసిన కవి జాషువా అని కొనియాడారు. కార్యక్రమంలో ప్రొఫెసర్స్ పి.శైలజ, అశ్వినీరెడ్డి, లావణ్య తదితరులు పాల్గొన్నారు. రాజోలు దళిత చైతన్యవేదిక కార్యాలయంలో గుర్రం జాషువా వర్ధంతిని నిర్వహించారు. జాషువా చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా దళిత చైతన్యవేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకృష్ణ మాట్లాడుతూ నేటి ఆధునిక కవులకు జాషువా ఆదర్శప్రాయుడిగా నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో దళిత చైతన్యవేదిక ఉపాధ్యక్షుడు చిలకపాటి శ్రీధర్, సభ్యులు చింతా శ్రీనివాస్, మట్టా సురేష్‌కుమార్, లిఖితపూడి బుజ్జి, జిల్లెల్ల వినోద్, చింతా మధుకుమార్, కాకర విశ్వనాథం, తెన్నేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రూ.32.13లక్షల సీఎం సహాయనిధి అందజేత


లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు

ఐ.పోలవరం, జూలై 24(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం నియోజకవర్గంలోని 26మందికి సీఎం సహాయనిధి నుంచి రూ.32,13,866 మంజూరయ్యాయి. మురమళ్ల క్యాంపు కార్యాలయం వద్ద గురువారం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు ఈసహాయాన్ని చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు నాగిడి నాగేశ్వరరావు, గుత్తుల సాయి, నాయకులు దాట్ల రామకృష్ణంరాజు, గొలకోటి దొరబాబు, పొద్దోకు బాలు, వేగేశ్న భాస్కరరాజు, చిక్కాల అంజిబాబు, కాకర్లపూడి రాజేష్, రాయపురెడ్డి మాణిక్యం, ఏలూరి మూర్తి, ఆకుల సత్తిబాబు, సలాది శేషారావు, దంగేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్‌కు కంప్యూటర్ బహూకరణ

మలికిపురం, జూలై 24(ఆంధ్రజ్యోతి): రామరాజులంక జిల్లాపరిషత్ హైస్కూల్‌కు గ్రామానికి చెందిన విశ్రాంత అడిషనల్ సెంట్రల్ ప్రావిడెంట్‌ఫండ్ కమిషనర్ మేడిచర్ల నారాయణప్ప రూ.లక్ష విలువైన రెండు కంప్యూటర్లను గురువారం బహూకరించారు. విద్యాభివృద్ధి విషయంలో ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని కేవీ రామలక్ష్మి, పాఠశాల కమిటీ చైర్మన్ రావూరి రాజారమేష్ తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరి అమ్మవారికి పూజలు

అమలాపురం రూరల్, జూలై 24(ఆంధ్రజ్యోతి): దేవాంగుల కులదేవత శ్రీచౌడేశ్వరి అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా బండారులంక శ్రీచాముండేశ్వరి అమ్మవారి ఆలయంలో గురువారం విశేషం పూజాభిషేకాలు నిర్వహించారు. చౌడేశ్వరి అమ్మవారికి అష్టద్రవ్య అభిషేకాలు జరిపించారు. లక్కింశెట్టి నిత్యానందం, అంకం సోదరుల ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్టీ చింతా శంకరమూర్తి, చంద్రకళ దంపతులు పాల్గొన్నారు. ఢిల్లీలో ఉన్న అమలాపురం ఎంపీ గంటి హరీష్‌బాలయోగి నిర్వాహకులకు ఫోన్‌చేసి కులదేవత చౌడేశ్వరి అమ్మవారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

సేవా కార్యక్రమాలు

అమలాపురం టౌన్, జూలై 24(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం సంయుక్త కార్యదర్శి పసలపూడి సతీష్ కుమారుడు మనోహర్ దీక్షిత్ పుట్టినరోజును పురస్కరించుకుని గురువారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. హెచ్‌ఐవీ బాధితులకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేశారు. శ్రీహరిమనోవికాస కేంద్రానికి మెడికల్ కిట్లు, క్లీనింగ్ సామగ్రి అందించారు. శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి గోశాల కమిటీ ద్వారా తౌడు బస్తాలు అందించారు. పలువురికి నిత్యావసర వస్తువులు, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

అనర్హులను అడ్డుకుని.. స్థానికులకు అవకాశాలు దక్కాలి

ఈడబ్ల్యూఎస్‌పై మల్లాడి


సీఎంకు సమస్యను వివరిస్తున్న మల్లాడి

యానాం, జూలై24(ఆంధ్రజ్యోతి): యానాంలో ఈడబ్ల్యూఎస్ కోటాలో అనర్హులకు అడ్డుకట్ట వేయాలని, స్థానికులకు అవకాశాలు దక్కాలనేనా ఉద్దేశమని పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు అన్నారు. ఎటువంటి రిజర్వేషన్ పొందని అగ్రవర్ణాలకు చెందిన వారికి విద్యా, ఉద్యోగావకాశాలు కల్పించడానికి ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్ర ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమల్లోకి తెచ్చినందుకు, దేశంలో పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు చేస్తున్నందుకు ప్రత్యేకధన్యవాదలు తెలిపారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ను కొందరు తప్పుడు మార్గంలో పెళ్లి దుర్వినియోగం చేస్తున్నారన్నారు. యానాంలో పుట్టి పెరిగిన వారు, తరతరాలుగా ఉన్నవారు, ఇతర ప్రాంతాల నుంచి యానాన్ని నమ్ముకుని వచ్చినవారు రెవెన్యూ శాఖ నుంచి ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ పొందడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వానికి పుదుచ్చేరి ప్రభుత్వం ఇప్పటికే నాలుగుసార్లు వినతులు ఇచ్చిందన్నారు. యానాంలోని అగ్రవర్ణాల వారికి భవిష్యత్‌లో ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండటానికి ఈనెల7న సీఎం రంగసామి, గవర్నర్‌కు కైలాశానాథన్‌లకు సమగ్ర వివరాలతో వినతిపత్రాలు ఇచ్చానన్నారు.

'గురుకులం'లో సీట్ల కోసం దరఖాస్తులు ఆహ్వానం

రాజోలు, జూలై 24(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజోలు గురుకుల బాలికల పాఠశాలలో 5, 6తరగతులకు ఎస్సీ కేటగిరిలో మిగిలిన సీట్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ టి.లలితకుమారి తెలిపారు. విద్యార్థులు ఆధార్ కార్డు తీసుకుని పాఠశాల ఆఫీసులో సాయంత్రం 4గంటలలోపు మూడు రోజుల్లో సంప్రదించాలన్నారు. వివరాలకు సెల్: 9701856723, 6303190325 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఉపాధి మేట్ల అధ్యక్షురాలిగా నిర్మల

అంతర్వేది, జూలై 24(ఆంధ్రజ్యోతి): సఖినేటిపల్లి గ్రామ పంచాయతీ వద్ద మేట్ సూరంపూడి రాజ్యలక్ష్మి అధ్యక్షతన ఉపాధి మేట్ల సమావేశం జరిగింది. సమావేశంలో మేట్ల సంఘం అధ్యక్షురాలిగా చిట్టూరి నిర్మలాకుమారి, ప్రధాన కార్యదర్శి చింతా హేమలత, కోశాధికారిగా బళ్ల నాగమణి, ఉపాధ్యక్షులుగా బొంతు దేవిపద్మ, కానుబోయిన మంగాదేవి, కానూరి శ్రీనుబాబు, కార్యదర్శులుగా చిట్టూరి కనకదుర్గ, బుగ్గి ఎస్తేరురాణి, దొండపాటి ప్రభాకర్, 21మంది సభ్యులతో ఉపాధిహామీ సంఘం కమిటీని ఎన్నుకుని తీర్మానం చేశారు. ఈకమిటీలో ప్రతీ మేట్‌కు సెల్ సౌకర్యంతో పాటు రీచార్జీను ప్రభుత్వమే భరించాలని, గౌరవ వేతనంగా రూ.2వేలు, ఉపాధి వేతనం చెల్లించాలని తీర్మానించినట్టు మేట్ల సంఘ అధ్యక్షురాలు నిర్మలకుమారి తెలిపారు.

శరవేగంగా రోడ్డు పనులు

అంతర్వేది, జూలై 24(ఆంధ్రజ్యోతి): సఖినేటిపల్లి సత్తిరేవు, లాకుపేట రోడ్డు పనులను చాలా రోజుల తరువాత పునఃప్రారంభించారు. రూ.1.32కోట్ల ఎంపీ నిధులతో ఈరోడ్డు నిర్మాణం జరుగుతుందని జేఈ సురేష్ తెలిపారు.

హరిహర వీరమల్లు చిత్రాన్ని వీక్షించిన ఎమ్మెల్యే

మలికిపురం, జూలై 24(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ లక్కవరం వేణుగోపాల పిక్చర్ ప్యాలెస్‌లో హరిహరవీరమల్లు సినిమాను తన అభిమానులతో కలిసి గురువారం వీక్షించారు. ఎమ్మెల్యే అభిమానులతో కలిసి కాలక్షేపం చేశారు. అభిమానులు ఎమ్మెల్యేతో సెల్ఫీలు వేయించారు.



ఆలమూరు మండలం జొన్నాడ వద్ద గోదావరి వరద

పెరుగుతున్న గోదావరి వరద

ఆలమూరు, జూలై 24(ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరద ప్రవాహంతో ఆలమూరు మండలంలో గోదావరి వరద పెరుగుతోంది. దీంతో లోతట్టు ప్రాంతాల్లోని లంక భూముల్లోకి వరదనీరు చేరుతోంది. లంక భూముల్లోకి వరదనీరు చేరితే వాణిజ్య పంటలకు తీవ్ర నష్టం కలుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని బడుగువానిలంక, మడికి, చెముడులంక, చొప్పెల్ల మూలస్థానం, జొన్నాడ, ఆలమూరు లంక భూముల్లోకి వరదనీరు అధికమైతే కోలుకోలేని నష్టం ఉంటుందని అంచనా వేస్తున్నారు. జొన్నాడ బ్రిడ్జి, పుష్కరఘాట్ వద్ద వరద నీరు ప్రవాహం ఉధృతంగా ఉంది.



వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో అష్టోత్తర పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

వాడపల్లి ఆదాయం రూ.2.79 లక్షలు

ఆత్రేయపురం, జూలై 24ఆంధ్రజ్యోతి): వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి గురువారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీనెలకొంది. నోము ఆచరించిన భక్తులు అష్టోత్తర పూజలు, నిత్య కల్యాణాలు జరిపారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తులు అన్న ప్రసాదంలో పాల్గొన్నారు. వివిధ సేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.2,79,947 వచ్చినట్టు ఉపకమిషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.

ఘనంగా తిరునక్షత్ర ఉత్సవాలు: వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం ఆండాళ్ అమ్మవారి తిరునక్షత్ర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు ఐదు రోజులపాటు జరగనున్నాయి. ఉదయం ఆండాళ్ అమ్మవారి సన్నిధిలో ద్రవిడ వేద పారాయణం నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ప్రాకారోత్సవం మేళతాళ మంగళ వాయిద్యాల మధ్య నిర్వహించారు. వీటి ఏర్పాట్లను ఈవో చక్రధరరావు పర్యవేక్షించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు.

ప్రమాదకర పరిశ్రమల్లో నిరంతరం

మాక్‌డ్రిల్ నిర్వహించాలి

ఆర్డీవో అఖిల



పరిశ్రమల యాజమాన్యాల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో అఖిల

రామచంద్రపురం(ద్రాక్షారామ), జూలై 24 (ఆంధ్రజ్యోతి): ప్రమాదాలు జరిగే పరిశ్రమల్లో ఎప్పటికప్పుడు మాక్‌డ్రిల్ నిర్వహించాలని పరిశ్రమల యాజమాన్యాలు, సంబంధిత అధికారులకు ఆర్డీవో అఖిల సూచించారు. గురువారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన పరిశ్రమల్లో సంక్షోభ నివారణ కమిటీ, లోకల్ క్రైసిస్ గ్రూపు సమావేశం ఆర్డీవో దేవరకొండ అఖిల అధ్యక్షతన జరిగింది. పరిశ్రమల సమీపంలో ఉంటున్న ప్రజలకు ప్రమాదాలపై అవగాహన కల్పించాలన్నారు. పరిశ్రమల తనిఖీ అధికారి కె.రాంబాబు మాట్లాడుతూ ప్రమాదకర కర్మాగారాల్లో తీసుకోవాల్సిన భద్రతా ప్రమాణాలు, ఈకమిటీ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. సమావేశంలో ఎంపీడీవోలు, అగ్నిమాపకదళ అధికారులు, వైద్య సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది, ఇతర కమిటీ సభ్యులు, డివిజన్ పరిధిలో పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి అమ్మవారికి సారె సమర్పణ

ద్రాక్షారామ, జూలై 24(ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం మండలం హసన్‌బాదలోనున్న మహాలక్ష్మి అమ్మవారికి గురువారం ఆషాడం సారె సమర్పించారు. గ్రామానికి చెందిన మహిళలు పసుపు, కుంకుమ, పండ్లు, స్వీట్లు, పువ్వులను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి మహాలక్ష్మి అమ్మవారికి సమర్పించారు. ఉండి వీరభద్రశర్మ బ్రహ్మత్వంలో అమ్మవారికి కుంకుమార్చన, లక్ష్మీ స్తోత్ర పారాయణం, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్‌రావు, చేనేత నాయకులు దొంతంశెట్టి సత్యప్రకాష్, విద్యా కమిటీ చైర్మన్ జానమళ్లిబాబు, వార్డు సభ్యులు జి.పద్మరాజు, అధిక సంఖ్యలో గ్రామస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



మహాలక్ష్మి అమ్మవారికి సారె సమర్పిస్తున్న భక్తులు

ఆర్టీసీ కార్గో కార్యాలయం పరిశీలన

రావులపాలెం, జూలై 24(ఆంధ్రజ్యోతి): రావులపాలెం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న కార్గో పార్శిల్ కార్యాలయాన్ని జిల్లా రీజనల్ మేనేజర్ రాఘవ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతిరోజు రూ.80వేలు కార్గో ద్వారా ఆదాయం వస్తున్నదని తెలిపారు. వ్యాపారానికి అనుగుణంగా కార్గో సేవలను విస్తృతపరుచుకోవాలని సూచించారు. ఆయన వెంట డిపో మేనేజర్ వైవీవీఎస్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



కార్గో కార్యాలయాన్ని పరిశీలిస్తున్న రీజనల్ మేనేజర్ రాఘవ కుమార్

అంగన్‌వాడీ పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు

కపిలేశ్వరపురం, జూలై 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని అంగన్‌వాడీ పాఠశాలల్లో విద్యార్థులకు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంగర పీహెచ్‌సీ వైద్యాధికారి పర్యవేక్షణలో రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా 1 నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆరోగ్య తనిఖీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలో భాగంగా పిల్లల బరువు, ఎత్తు, ఛాతీ, కొలతలు, తదితర వాటిని తీసుకోవడమే కాకుండా రక్తపరీక్షలు, బీపీ, వినికిడి, దృష్టి లోపం, ఇతర వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహిస్తున్నారు. అనంతరం ఆ పిల్లలకు సంచార చికిత్సలోని వైద్యాధికారి ద్వారా పరీక్షలు చేస్తామని, నయంకాని వ్యాధులున్న పిల్లలను పీహెచ్‌సీకి లేదా, ప్రభుత్వాసుపత్రికి గాని, డ్రైస్ సెంటర్లకు గాని రిఫర్ చేసి చికిత్స చేయిస్తామన్నారు. ఆరోగ్య తనిఖీతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, హ్యాండ్ వాష్ తదితర అంశాలపై అవగాహన కలుగచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో మల్లిఖార్జునుడు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ రామారావు, హెల్త్ సూపర్‌వైజర్ నానిబాబు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



పడమరఖండ్రిక పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

అన్యమత ప్రార్థనల్లో పాల్గొన్న సిబ్బంది తొలగింపు

అమలాపురం టౌన్, జూలై 24(ఆంధ్రజ్యోతి): అమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో పనిచేస్తోన్న ముగ్గురు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది అన్యమత ప్రార్థనల్లో పాల్గొనడంతో అందిన ఫిర్యాదుల మేరకు దేవస్థానం ఈవో యర్రా వెంకటేశ్వరరావు గురువారం వారిని విధుల నుంచి తొలగించారు. దేవస్థానంలో పనిచేస్తోన్న స్వీపర్లు కె.అనూషాదేవి, ఆర్.సుబ్బలక్ష్మి, స్కావెంజర్ కె.నాగేంద్రబాబు ఇటీవల దూరప్రాంతంలోని ప్రార్థనా మందిరానికి వెళ్లి ప్రార్థనల్లో పాల్గొన్న ఫొటోలు, వీడియోలను వాట్సాప్ స్టేటస్‌గా పెట్టుకున్నారు. ఫొటోలు, వీడియోలు బయటకు రావడంతో వాటి ఆధారంగా పలువురు దేవదాయశాఖ ఉన్నతాధికారులకు, ఈవోకు ఫిర్యాదు చేశారు. విచారణ అనంతరం వారు ప్రార్థనలకు హాజరవుతామని చెప్పడంతో విధుల నుంచి తొలగించినట్టు వేంకటేశ్వరరావు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కపిలేశ్వరపురం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): అంగర సబ్‌స్టేషన్ పరిధిలోని కపిలేశ్వరపురం, అంగర, పడమరఖండ్రిక, వెదురుమూడి, టేకి, మాచరమట్లలు, శ్రీరామపురం, వల్లూరు, నల్లూరు, కాలేరు, సుభద్రాపురం, అచ్యుతాపురం, వడ్లమూరు గ్రామాల్లో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని రామచంద్రపురం ఈఈ కె.రత్నాలరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్స్‌పై లైన్‌ల మరమ్మతులు, చెట్ల కొమ్మలు తొలగించడం, కొత్త బ్రేకర్స్ పెట్టడం పనుల వల్ల కరెంట్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు.

రాయవరంలో...

రాయవరం, (ఆంధ్రజ్యోతి): మండలంలోని పసలపూడి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ రామచంద్రపురం డీఈఈ కె.రత్నాలరావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ పసలపూడి సబ్‌స్టేషన్ పరిధిలో పలు మరమ్మతుల కారణంగా పసలపూడి రూరల్, ఇండస్ట్రియల్, పసలపూడి టౌన్ ఫీడర్, చెల్లూరు గ్రామానికి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు.

ఆలమూరులో...

ఆలమూరు, (ఆంధ్రజ్యోతి): మండలంలో విద్యుత్ లైన్ల నిర్వహణలో భాగంగా శుక్రవారం ఆయా గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని రామచంద్రపురం ఈఈ రత్నాలరావు తెలిపారు. ఆలమూరు, చొప్పెల్ల సబ్‌స్టేషన్ పరిధిలోని కలవచర్ల, జొన్నాడ, పెనికేరు, బడుగువానిలంక గ్రామాల్లో విద్యుత్‌లైన్లపై ఉన్న చెట్టు కొమ్ములను తొలగింపులో భాగంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు.



శాకంబరిగా దర్శనమిచ్చిన జొన్నాడ గ్రామదేవత సోమాలమ్మ అమ్మవారు

శాకంబరిగా సోమాలమ్మ అమ్మవారు

ఆలమూరు, జూలై 24(ఆంధ్రజ్యోతి): ఆలమూరు మండలం జొన్నాడ గ్రామదేవత సోమాలమ్మ అమ్మవారిని శాకంబరిగా అలంకరించారు. ఆషాడమాసం అమావాస్య సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు. శాకంబరిగా దర్శనమిచ్చిన అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు జరిపారు.

నేడు పీఠంలో శ్రావణ శుక్రవారం పూజలు

రాయవరం, జూలై 24(ఆంధ్రజ్యోతి): వెదురుపాక విజయదుర్గా పీఠంలో శ్రావణమాసం తొలి శుక్రవారాన్ని పురస్కరించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు పీఠం అడ్మినిస్ట్రేటర్ వీవీ బాపిరాజు తెలిపారు. గురువారం వెదురుపాకలో ఆయన మాట్లాడుతూ విజయదుర్గా అమ్మవారికి వివిధ రకాల ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించిన అనంతరం మహిళలతో సామూహిక శ్రీచక్ర కుంకుమార్చనలు జరుగుతాయన్నారు. విజయదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో అన్నసమారాధన జరుగుతుందన్నారు.

వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.3.24 లక్షలు

రామచంద్రపురం(ద్రాక్షారామ), జూలై 24 (ఆంధ్రజ్యోతి): రామచంద్రపురంలోని హౌసింగ్ బోర్డు వెంకటేశ్వరస్వామికి హుండీ ద్వారా రూ.3,24,878 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సీహెచ్ సత్యనారాయణ తెలిపారు. గురువారం స్వామివారి హుండీలను దేవదాయశాఖ తనిఖీదారుడు బాలాజీరామ్‌ప్రసాద్ పర్యవేక్షణలో లెక్కించారు. కార్యక్రమంలో గండ్రోతు వెంకటేశ్వరరావు, కాకర అమ్మన్న చౌదరి, అడపా సత్తిరాజు, ఎంఆర్‌కే సత్యనారాయణ, వై.సత్యనారాయణ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

రాజోలు, జూలై 24(ఆంధ్రజ్యోతి): రాజోలు గురుకుల బాలికల పాఠశాలలో 5, 6 తరగతులకు ఎస్సీ కేటగిరిలో మిగిలిన సీట్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ టి.లలితకుమారి తెలిపారు. వివరాలకు 97018 56723, 63031 90325 నంబర్లలో సంప్రదించాలన్నారు.



కొత్తపేట మండలం ఉచ్చిలిలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



మండపేటలోని 1వ వార్డులో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం

సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బండారు, వేగుళ్ల

ఆత్రేయపురం, జూలై 24(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుప్పకూలగా, సీఎం చంద్రబాబు ఏడాది పాలనలోనే అన్నిటినీ చక్కదిద్ది ఎన్నికల హామీలను నెరవేరుస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. గురువారం ఆత్రేయపురం మండలం ఉచ్చిలిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే బండారు ఇంటింటికి వెళ్లి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు హామీ నెరవేరుతుందన్నారు. అనంతరం వివిధ అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు కూసంపూడి రామకృష్ణంరాజు, క్లస్టర్ ఇన్‌చార్జ్ ముదునూరి వెంకట్రాజు, సొసైటీ అధ్యక్షుడు తోటకూర సుబ్బరాజు, నీటి సంఘం అధ్యక్షుడు తోటకూర సత్తిరాజు, టీడీపీ మండల తెలుగు యువత అధ్యక్షుడు వెత్సా అనిల్, టీడీపీ గ్రామ అధ్యక్షుడు ముదునూరి నరేంద్రరాజు, ఎంపీటీసీ మట్టా లక్ష్మిప్రసాద్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

మండపేట, (ఆంధ్రజ్యోతి): కూటమి ఏడాది పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను 90 శాతం పైబడి అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. వైసీపీ పాలనలో అప్పటి పాలకుల నేరాల కారణంగా జైళ్లలో ఉండాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. గురువారం మండపేటలోని 1వ వార్డులో పర్యటించి సుపరిపాలన, తొలిఅడుగు కార్యక్రమంలో వేగుళ్ల పాల్గొన్ని కూటమి విజయాలను వివరించారు. ప్రజలు సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు మచ్చా నాగు, నల్లమిల్లి వీర్రెడ్డి, ఉంగరాల రాంబాబు, జాగుసేప్రా, షేక్ ఇబ్రహీం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రేపు వాటర్ ట్యాంకు ప్రారంభించేందుకు

చురుకుగా ఏర్పాట్లు

మండపేట, జూలై, 24(ఆంధ్రజ్యోతి): బూరుగుంట చెరువు వద్ద వున్న వాటర్ ట్యాంకు శిథిలావస్థకు చేరటంతో రూ.27లక్షల నిధులతో మరమ్మతులు పూర్తిచేశారు. ట్యాంకు పైటాప్‌శ్లాబ్ కూలిపోవటంతో రెండు నెలల పాటు పట్టణవాసుల మంచినీటి సరఫరాకు అంతరాయం కలిగింది. పూర్వం మున్సిపాల్టీ ఏర్పడిన సమయంలో నిర్మించిన వాటర్‌ట్యాంకు దెబ్బతింది. దీని స్థానంలో మరోదాన్ని నిర్మించేందుకు ప్రతిపాదనలను అధికారులు సిద్ధం చేశారు. తాత్కాలికంగా రూ27లక్షలతో శ్లాబ్‌వేసి దానిపై టార్పాలిన్‌తోపాటు రేకేలకు కూడా ఏర్పాటు చేశామని మున్సిపల్ డీఇఇ శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 26న వాటర్ ట్యాంకు ద్వారా మంచినీరును వదులుతామని ఆయన వెల్లడించారు. ఈనెల 26, 27 రెండురోజుల పాటు ట్రయల్ రన్ కారణంగా పట్టణ ప్రజలు ఎవరూ ట్యాంకు నీరు తాగవద్దని కమిషనర్ రంగారావు, డీఇఇ శ్రీనివాస్ కోరారు.



ద్వారపూడి వద్ద పంట కాల్వలో పెరిగిపోయిన తీగలు

పంటకాల్వాలో తిష్టవేసిన గుర్రపు డెక్కతో

నీటి సరఫరాకు అంతరాయం

మండపేట, జూలై 24(ఆంధ్రజ్యోతి): సాగునీరు అందించే పంటకాల్వల్లో పెరిగిపోయిన గుర్రపుడెక్క, తూడు కారణంగా సాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతోంది. ధవళేశ్వరం, సామర్లకోటకు వెళ్లే ప్రధాన పంటకాల్వకు పలుచోట్ల గుర్రపుడెక్క, తూడు పేరుకుపోయి సాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతోంది. సాగునీటి సంఘాలు, ఇరిగేషన్ శాఖ కాల్వల మరమ్మతులు చేపట్టినప్పటికీ ప్రధాన కాల్వల్లో మాత్రం తూడు తొలగించకపోవటం వల్ల సాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతోంది. పంటకాల్వలో తూడు తొలగించాలని ప్రజలతో పాటు పలువురు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



పాలతోడులో కాటన్ వర్ధంతిని పురస్కరించుకుని నివాళులర్పిస్తున్న దృశ్యం

కాటన్ ముందుచూపుతోనే డెల్టా సస్యశ్యామలం

మండపేట, జూలై 24(ఆంధ్రజ్యోతి): కాటన్ మహనీయుడి ముందుచూపుతోనే గోదావరి జిల్లాలు సస్యశ్యామలం అయ్యాయని వక్తలన్నారు. మండలంలోని పాలతోడు గ్రామంలో కాటన్ వర్ధంతిని జరిపారు. గ్రామంలో విగ్రహం ఏర్పాటు చేసి అయిదేళ్లు అయ్యిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కాటన్ విగ్రహానికి స్థానిక నేతలు నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖలో పనిచేసే ఉద్యోగులకు చీరలు, మెమోంటోలను బహుకరించారు. కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వెలగతోడు సహకార సంఘ అధ్యక్షుడు అబ్బు మాజీ సర్పంచ్ గజ్జారపు రామకృష్ణ, పాలతోడు మాజీ సర్పంచ్ పిల్లా పద్మతాతీలు, మాజీ సర్పంచ్ సరాకులు అబ్బులు, నిమ్మలపూడి వీరన్న చౌదరి, యేలేటి వెంకట్రావు, పిల్లా నాగేశ్వరరావు, పిల్లా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని బైపాస్ రోడ్డులో వున్న కాటన్ విగ్రహం, తాపేశ్వరం లాకులు వద్ద, ఏడిద, అర్తమూరు, కేశవరం తదితర గ్రామాల్లో వర్ధంతిని జరిపారు. కార్యక్రమంలో రైతులు, నీటి సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

మెప్మా సిబ్బందికి ట్యాబ్‌ల పంపిణీ

మండపేట, జూలై 24(ఆంధ్రజ్యోతి): మున్సిపాల్టీలో వున్న మెప్మా విభాగంలో పనిచేసే ఆర్పీలకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబ్‌లను గురువారం ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అందిం చారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా వారికి ప్రభుత్వం ట్యాబ్‌లను అందించిందని ఆయన అన్నారు. మెప్మా సిబ్బంది తమ కార్యకలాపాలన్నీ ట్యాబ్‌ల ద్వారా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ పి.రాణి, మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, మున్సిపల్ కమిషనర్ టీ.వీ. రంగారావు, మెప్మా సీఎంఎం సుజాత తదితరులు పాల్గొన్నారు.



మెప్మా సిబ్బందికి ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల

చింతలూరులో ఘనంగా చండీహోమం

ఆలమూరు, జూలై 24(ఆంధ్రజ్యోతి): చింతలూరు నూకాంబిక అమ్మవారి ఆలయంలో గురువారం చండీహోమం నిర్వహించారు. ఆషాడమాసం అమావాస్య సందర్భంగా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చండీహోమాన్ని పండితులు శాస్త్రోక్తంగా జరిపించారు. హోమం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు అధికసంఖ్యలో భక్తులు పలు గ్రామాల నుంచి వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యనిర్వహణాధికారి వుండవల్లి వీర్రాజుచౌదరి ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు.



చింతలూరు నూకాంబిక అమ్మవారి ఆలయంలో చండీహోమం జరుపుతున్న దృశ్యం



పామర్రులో అధ్వానంగా ఉన్న పుంతగట్టు

చినుకు పడితే..చిత్తడే

కె.గంగవరం, జూలై 24(ఆంధ్రజ్యోతి): చినుకు పడితే అక్కడి రోడ్లు చిత్తడిగా మారి రైతులను తీవ్ర ఇబ్బందులను గురి చేస్తున్నాయి. మండలంలోని రైతులకు ఉపయోగపడే ఆయా పుంత రోడ్లు గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఆయా పుంతరోడ్లన్నీ చిత్తడిగా మారాయి. వ్యవసాయ పనులు జోరందుకోవడంతో పొలాలకు ఎరువులు తరలించాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం అయినా రైతుల సమస్యలు గుర్తించి పుంత రోడ్లను అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.



ఏడిద సంఘమేశ్వరంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకస్వామి

శివాలయాల్లో ప్రత్యేక పూజలు

మండపేట, జూలై, 24(ఆంధ్రజ్యోతి): ఆషాడ అమావాస్యను పురస్కరించుకుని గురువారం పలు శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. మండపేట రథంగుడి సెంటరులో వున్న అగస్త్యేశ్వర స్వామి ఆలయంతోపాటు ఏడిద సంగమేశ్వర స్వామి ఆలయం, తాపేశ్వరం, అర్తమూరు. ద్వారపూడి, కేశవరం పాలతోడు, వెలగతోడు, తదితర గ్రామాల్లో వున్న శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



కాటన్‌కు నివాళి

మండపేట, జూలై 24(ఆంధ్రజ్యోతి): విజయవాడలో కాటన్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షురాలు షర్మిలతో కలిసి కాటన్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కిసాన్‌సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కామన ప్రభాకరరావు.